వ్యాకరణ చంద్రిక

మూడవ భాగము

Approved for Class use: Vide Consolidated List of Text Books
P. II Page 154 Dated 27—5—41

గ్రంథకర్త

ఉభయభాషాప్రవీణ, వేదాంతపారీణ,

మిన్నికంటి గురునాథశర్మ,

తెలుగు పండితుడు

హిందూ హైస్కూలు, గుంటూరు.

1945

కాపీరైట్]

[వెల రూ. 0-8-0

C. 7793





ఆ ని వ లు కు

మహాజనుల

1-వ ఫారము మొదలు B A వఱకు బాలవ్యాకరణమే పఠనీయ గ్రంథ మగుటయు కొక్కొక్క-చోట నొక్కొక్క తరగతి కైదార్లు రుపాధ్యాయులుండి యొకరు చెప్పిన నొకరు చెప్పమిచేఁ బరీక్షలో విద్యార్థులు నష్టపడుచుండుటయుఁ జూచి నా యనుభవము బురస్కరించుకొని వ్యాకరణరచనమునకు దొరకొంటిని

దీనిని దరగతికిఁ దగినట్లు పారిభాషికముల జోలి కెక్కువగాఁ బోక S S L C రివైజ్డ్ స్కీము ననుసరించి వ్రాసితిని.

పునరుక్తులు — విసంధులు — మాత్రాలాఘవములు మున్న గువానిం బాటింపక అజ్ఞుఁడుగూడ దెలిసికొనునట్లు వ్రాసితిని. కొన్ని కొన్ని చోట్ల బాలురకు సులభముగాఁ దెలియుటకై క్రొత్త త్రోవలం బోతిని విద్యార్థుల కీ గ్రంథ మెంతయో సాయపడునని తలంతును.

గుంటూరు
1—12—36

విధేయుఁడు
గురు నా థ శ ర్మ

విషయసూచిక

	పారము	
1	వర్ణసంజ్ఞలు	1
2	ద్రుతప్రకృతికములు	9
3	కళలు	15
4	అచ్చుసంధి	21
5	ద్రుతప్రకృతికసంధి (అచ్చుపరమైన)	37
6	ద్రుతప్రకృతికసంధి (పరుషసకళస్థిరములు పరమైన)	32
7.	కృదంతములు	39
8.	తద్ధితములు	4
9.	సమాసములు	44
10	వివిధధాతువులు	50
11	వివిధధాతురూపములు	56
12.	అకారాది ప్రత్యయములు	73
13.	అజసన్న	83
14	భాషాభాగములు	92
15	శబ్దలక్షణము	95

పదవిభాగమునకు గొన్ని సూచనలు

వ్యాకరణ చంద్రిక

మూడవ భాగము

మొదటి పాఠము

వర్ణ సంజ్ఞలు

1 వర్ణమనగా అక్షరము సజ్ఞ అనగా గుర్తు

మనము వ్యవహారముకొఱకు ఒక్కొక్కదాని కొక్కొక్క పేరు పెట్టుకొందుము. అట్లే వ్యాకరణశాస్త్రమున కొన్నింటికి కొన్ని పేరులు పెట్టుకొంటిమి ఆపేరులే సంజ్ఞలు అక్షరములకును అట్టి సంజ్ఞలు కలవు అచ్చులు, హల్లులు, పరుషములు మొదలైనవి.

2 కొన్ని అక్షరములు చేరి పద మగును కొన్నిపదములు చేరి వాక్య మగును కొన్నివాక్యములు చేరి వ్యాస మగును. కొన్ని వ్యాసములవలన గ్రంథ మగును

రాముడు—పదము రాముడు విభీషణుని రక్షించెను—వాక్యము.

ఇట్టివాక్యములు గలదియే రామాయణ మను గ్రంథము.

3 ఒకరి యభిప్రాయము నొకరికిఁ దెలియఁజేసికొనుటకు భాష కావలయును అట్టి భాషలు మన భారతదేశమున నెన్నియో కలవు. ఆంధ్రులు వ్యవహరించునది ఆంధ్రభాష

4 ఆంధ్రభాషలో అచ్చ తెలుఁగుపదములును, సంస్కృత పదములును గలవు

పాత్రము అచ్చ తెలుఁగుపదము పుస్తకము సంస్కృతపదము

5 తెలుఁగునే తెనుఁగు—ఆంధ్రము అని వ్యవహరించుచున్నారు.

6. అచ్చ తెలుఁగున కక్షరములు 37

తెలుఁగులో సంస్కృతపదములును కలిసియుంటచే సంస్కృత పదములు గాక మిగిలియున్నవానిం దెచ్చటకు అచ్చ తెలుఁగంటిమి అచ్చ తెలుఁగులో సంస్కృతపదము లుండ వని భావము.

7 (a అం దచ్చులు 12 అచ్చ తెలుఁగులో అచ్చులు 12

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ.

(b హల్లులు 23 అచ్చ తెలుఁగులో హల్లులు 23.

క గ, చ చ జ జ, ట డ ణ, త ద న, ప బ మ, య ర ల వ, స హ ళ, అ

(c ఉభయములు 2 ఁ - అరసున్న ం - నిండుసున్న

8. సంస్కృతభాషకు వర్ణములు 50.

వర్ణము లనఁగా అక్షరములు.

9 a) సంస్కృతమున అచ్చులు 14

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ.

b సంస్కృతమున హల్లులు 34.

క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ. త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ; ళ

(c సంస్కృతమున ఉభయములు 2

ం — నిండుసున్న — విసర్గము

ఃఁ — దీనిని విసర్గ మనియు రెండు సున్న లనియు నందురు.

10 సంస్కృతముననుండి అచ్చు తెలుగునలేని వర్ణములు 19

a ఇంపు అచ్చులు 4 ఋ ఌ ౠ ౡ.

(b) ఇంపు హల్లులు 4.

ళ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ, ఫ ధ, ఘ భ, ఱ ష.

c) ఉభయములలోని (విసర్గము).

11 అచ్చుతెలుఁగున నుండి సంస్కృతమున లేని యక్షరములు 6

ఇంపు అచ్చులు 2 ఎ ఒ

హల్లులు 3 చ జ ఱ,

ఉభయము 1 ఁ అఱునున్న

12 సంస్కృతమునను అచ్చుతెలుఁగుననను ఉన్నవర్ణములు 31

అచ్చులు 10 అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ

హల్లులు 20

క గ, చ జ ట డ ణ త ద న ప బ మ య ర ల వ న హ ళ.

ఉభయము 1 ం బిందువు

13 ఆంధ్రభాషకు వర్ణములు 56

ఆంధ్రము — తెలుఁగు — తెనుఁగు అన్నప్పుడు సంస్కృత పదములు అచ్చుతెలుఁగుపదములు కలిసియున్నభాష అనియు అచ్చు తెలుఁగు — అచ్చుతెనుఁగు — అచ్చాంధ్రము అన్నప్పుడు సంస్కృత పదములు కలియనిభాష అనియు గ్రహింపుఁడు

అచ్చుతెలుఁగుననుండి సంస్కృతమున లేని వర్ణములు	6
సంస్కృతముననుండి అచ్చుతెలుగున లేని వర్ణములు	19
అచ్చుతెలుఁగుననను సంస్కృతముననను గల వర్ణములు	31
	6

14. అచ్చులకు స్వరములు - ప్రాణములు అని పేరులు ఇవి స్వతంత్రములు ఇతరాక్షరముల సాహాయ్యము లేకున్నను ఇవి ఉచ్చరింపఁబడును. ఉదా అల్లము - ఇంగువ మొదలైనవి

15 హల్లులకు వ్యంజనములు - పరాణులు అని పేరులు

ఇవి అస్వతంత్రములు. అచ్చుల సాహాయ్యము లేక ఇవి పూర్తిగా పలుకఁబడవు. ప్రాణముకలవి అనఁగా అచ్చుకలవి కనుకనే ప్రాణులు అన్న పేరు వచ్చినది.

క - క్ ఈ రెంటిని పలికి భేదమెఱుంగఁడు.

16. అచ్చులేని హల్లును ఈగుర్తుంచి వ్రాయవలయును అవి పొల్లుహల్లులు క్-ఖ్-గ్-న్-మ్-య్-ల్ మొదలైనవి. అచ్చులేని హల్లును పొల్లు హల్లందురు

హల్లుపై ఒక అచ్చుమాత్రమే ఉండును. రెండచ్చు లుండవ్ర. క - ఖ - కి - కో మొదలైనవి.

17. రెండుహల్లులు కలిసియుండునుగాని రెండచ్చులు కలిసి యుండవు. వ్ర్ - వ్ర - నిష్కర్ష మొదలైనవి

18 అచ్చుపై పొల్లు హల్లుండును గాని పొల్లుహల్లుపై అచ్చు విడిగా నుండదు. ఉ లో ము ను ల్

నకార ఉకారములు 'ను' ఉకార మంతమందున్నది.

ఆ 'ఉ' కారముపై 'ల్' అను లకార మున్నది

19. పొల్లుహల్లునకు పరమై అచ్చున్నచో ఆ అచ్చు తన పూర్వ మందలి పొల్లుహల్లులో కలసిపోవలసినదే. విడిగా నుండరాదు. ఇది సుగ్రీవాజ్ఞ, ఉదా వార్ల్ ఉండిరి

లకారమునకు పరమందు ఉకార మున్నది. అట్లుండరాదు. లకారములో కలియవలయును. ల కార ఉ కారములు 'లు' కనుక వార లుండిరి అని వ్రాయవలయును.

20 ం - ఁ - ఃవీనికి ఉభయము లని పేరు

ఉభయము లనఁగా అచ్చుగుణము — హల్లుగుణము రెండును కలవి యని భావము (ఎట్లనఁగా)—

గంట గ కార అ కారములు 'గ'. ఈ సున్నకు పూర్వమం దచ్చున్నది అనగా అచ్చునకు పరమై సున్నకలదు అచ్చునకు పరమై అచ్చు విడిగానుండదు అట్లున్నదిగాన ఈ సున్న హల్లు కావలయును. మఱొకరీతిగా చూచినచో, హల్లు మఱొక అక్షర సాహాయ్యముచే గాని పూర్తిగఁ బలుకఁబడనేరదుగదా గంటలో 'గ సాహాయ్యముచే సున్న పలుకఁబడుచున్నది కనుక నిట్లు హల్లుగుణము దీని కుండెను

ఇఁక అచ్చుగుణములఁ జూతము రెండచ్చులొకచో నుండవు. అనఁగా అచ్చున కచ్చుపరమై రెండును విడివిడిగా ఒక పదములో నుండవు.

గఁటం. సున్నకు టకారము పరమైనది కాని అచ్చుపరము కాలేదు. సున్నకు అచ్చుపరమగు పద మొక్కటియు లేదు - అనఁగా ఉండదు. ఎందువలన నుండదనఁగా—సున్న అచ్చుగుణము కలది గాన దానికి పరమం దచ్చుండదు. ఇట్లు హల్లుగుణము అచ్చుగుణము రెండును కలది కాన ఇది ఉభయ మనఁబడెను మిగిలినవానికి నిట్లే యెఱుంగునది.

21 సున్న — బిందువు — అనుస్వారము ఇవి పర్యాయ పదములు.

22. ఁ దీనిని అఱసున్న — అర్ధబిందువు — అర్ధానుస్వారము — ఖండబిందువు అందురు

23. ం దీనిని నిండుసున్న — పూర్ణబిందువు — పూర్ణానుస్వారము అందురు.

24 స్వర మనఁగా అచ్చు. అచ్చు ననుసరించియుండునుగాన ఇవి అనుస్వారము లనఁబడెను కావునసే అం ఆ అని అచ్చుతో చేర్చి చెప్పుట

25 హల్లునకు పరమై బిందు వుండదు.

ఉదా. గ్ం ఇట్లుండదు

26 అచ్చులకు ఉచ్చారణకాలముం బట్టి హ్రస్వదీర్ఘ భేదములు కలవు

(a) కొద్దికాలములో ఉచ్చరింపఁ బడుటచే

అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ వీనిని హ్రస్వము లందురు.

b దీర్ఘకాల ముచ్చరింపఁ బడునవి గాన

ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ వీనిని దీర్ఘము లందురు.

27. హల్లులకు హ్రస్వములు – దీర్ఘములు అను భేదము లేదు. కాని, అచ్చులతో కలిసినప్పుడు అనఁగా హ్రాస్వాచ్చుతో కలిసిన హల్లును హ్రాస్వాక్షర మనియు దీర్ఘాచ్చుతో కలిసిన హల్లును దీర్ఘాక్షర మనియు నందురు

న, క గ మొదలైనవి హ్రాస్వాక్షరములు

నా కా గా మొదలైనవి దీర్ఘాక్షరములు

28 క చ ట త ప ఈ యాఱును పరుషము లనంబడును. అనఁగా పరుషము లని యెఱ్ఱటనైన వాడినచో ఈ ఆఱక్షరము లని గ్రహింపవలెను ఇది దీనికి సంజ్ఞ

29. గ జ డ ద బ వీనికి సరళము లని పేరు

30. పరుష సరళములుకాని హల్లులు స్థిరములు అనఁబడును.

ఖ ఘ ఙ, ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ న ఫ భ మ య ర ల వ శ ష స హ ళ ఱ

31 ఱ-న్ దీనికి నకారము—ద్రుతము అని పేర్లు

32. నకారము చివరఁగల పదమును ద్రుతప్రకృతికము — ద్రుతాంతము అందురు. ఉదా: నాతోఁ మొదలైనవి

33 నకారము చివరలేని పదమును 'కళ అందురు

ఉదా రాముఁడు మొదలైనవి

34 ఒకేరకమైన రెండుహల్లులు పెనవేసికొని ఉన్నచో అది ద్విత్వాక్షరము అనఁబడును

అక్క.ం క్క — ఇందు రెండు క కారములు పైని అకారము కలదు రెండు క కారములు ఒకదానితో నొకటి ఎడము లేకుండ కలిసి యున్నవి.

ఉదా అమ్మ - అత్త - అన్న - అయ్య - అవ్వ మొదలైనవి

35 రెండుగాని, అంతకుమించిగాని హల్లులు కూడియున్నచో అది సంయుక్తాక్షరము అనఁబడును ఉ అద్రి - మత్స్యము మొ

36 ఆగమము - అనఁగా అక్షరము ప్రక్కన మఱొక అక్షరము మిత్రునివలె వచ్చి కూర్చుండుట

37 ఆదేశము - అనఁగా అక్షరమును బోఁగొట్టి ఆ స్థానమున మఱొక యక్షరము శత్రువువలె వచ్చి ఆక్రమించుట

38 నిత్యము - చెప్పిన కార్యము తప్పక రావలయునని ఈ పదము తెలుపును

39 వైకల్పికము - చెప్పిన కార్యము రావచ్చును, రాక పోవచ్చును, రెండు విధముల వ్రాయవచ్చు ననుట

40 లోపము - వర్ణము కన్పింపకపోవుట

41 'ఇ ఈ ఎ ఏ అను స్వరములతోఁ గూడిన 'చ జ లు తాలవ్యములు. అనఁగా ఆ అచ్చులతోఁగూడిన చ జ లను దవడ లతో నుచ్చరింపవలెననుట.

చిలుక – చీర – చెఱువు – చేఁ,
జింక – జీతము – జెముడు – జేనెడు మొదలైనవి

42 అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ వీనితోఁగూడిన 'చ జ లు దంత్య ములు అనఁగా దంతములవలన పుట్టును అనఁగా పండ్లతో నుచ్చ రింపవలయు నని తెలిసికొనుఁడు.

43 ఈ దంత్యములకు గుర్తుగా ఆ యక్షరములకుపై '⁀' ఇట్లు వేసెదరు: చ ⁀ ⁀ ⁀

ప్రత్యయ ప్రకృతికములు

ప్రత్యయ మనఁగా నకారము అది చివరఁగల పదమును ప్రత్యయప్రకృతికము లేక ప్రత్యాంతము అని అందురు

2 నిఁ-నుఁ-లఁ (ద్వితీయ)

చేతఁ-చేఁ-తోడఁ-తోఁ (తృతీయ)

కొఱకుఁ (చతుర్థి)

వలనఁ-కంటెఁ (పంచమి)

కిఁ-కుఁ-లోఁ-లోపలఁ (షష్ఠి)

అందుఁ-నఁ (సప్తమి)

ఈ ప్రత్యయములు చివరచేఁ విశేష్య విశేషణ సర్వనామములు ప్రత్యయప్రకృతికములు.

మఱొకరీతి —ప్రథమావిభక్తి-కూర్చి-గతించి - కై-పట్టి-యొక్క ప్రత్యయములు గాఁ గల్గిన వన్నియు ప్రత్యాంతములు.

పుస్తకములఁ-పుణ్యాత్మునిచేఁ-నాయందుఁ మొ

3 సర్వనామములలో నేను-తాను అను ప్రథమావిభక్తులును ప్రత్యాంతములు నేఁ - తాఁ అనియు ననవచ్చును

4. అంతాదు లవ్యయములు ప్రత్యాంతములు

అఁతఁ అంతటఁ అవ్వలఁ, ఆవలఁ, అనలఁ, ఇఁకఁ, ఇంకఁ ఎట్టకేలకుఁ ఎట్టకేనిఁ, ఎల్లఁ, కడుఁ కనుకఁ కానఁ, కావునఁ కూడఁ, క్రమ్మఱఁ గ్రక్కునఁ, తర్వాతఁ దనుకఁ,

దాఁకఁ పిదపఁ పిమ్మటఁ, మఱలఁ, చాలఁ వలెఁ, రీతిఁ, ఎడఁ ఎడలఁ, మిగులఁ మీఁదఁ పైఁ క్రిందఁ, పయిఁ, వఱకుఁ, తక్కఁ తప్పఁ చోఁ మొదలైనవి అంతాదులు (ఇవి నోటికి వచ్చిన మంచిది).

అంతఁ - అంతటఁ-తుదవాతఁ —అంత నతం డరిగెను అంతట నే నిట్లంటిని

అవ్వలఁ - పిమ్మటఁ —అవ్వల నెవ్వరు నవ్వరాదు

ఎలఁ (అన్ని అని అర్థము) —ఎల్లవైపులఁ జూచితిని

క్రమ్మఱఁ - మఱలఁ — నీకు పాఠముఁ రాలేదు క్రమ్మఱఁ జదువుకొని రమ్ము మఱల జవాబు చెప్పకుము

దనుకఁ — ఎట్లకేని (మిక్కిలి కష్టముతో చాలసేపటికి అని అర్థము) — ఎట్టకేలకు నంధి కొప్పించితిని

చాల - కూడ (వీనిని బాలురందఱు తప్పు వ్రాసెదరు).

భీముఁడు చాల బలము కలవాఁడు. నీకు కూడా చాల బలము కలదు

నీకు కూడా చాలా బలము కలదు అని దీర్ఘు మిచ్చి వ్రాయరాదు

ఎడఁ - ఎడలఁ - చోఁ — చదివినయెడలఁ దెలివి వచ్చును

నీవు చదువనిచో పరీక్ష కాఁగలవా? 'చదివిన యడల అని బాలుఁడు వ్రాసెదఁడు. అట్లు వ్రాయరాదు చదివినయెడల అని మో' వ్రాయవలయును.

5 a) యుఁ-మఁ అనునవ్యయములు ద్రుతాంతములఁ.

(b) అకారాంత — ఇకారాంత — ఎకారాంతములపై "యుఁ" చేరును

బల్లయుఁ - గోడయుఁ - సీతయుఁ (అకారాంతము)

కోఁతియుఁ - కాకియుఁ - బడియుఁ (ఇకారాంతము)

గారెయుఁ - గేదియుఁ - రొట్టెయుఁ (ఎకారాంతము)

c ఉకారాంతములపై 'నుఁ' చేరును

రాముఁడును లక్ష్మణుఁడును వని కేగిరి

సీతయు రాముఁడును సౌమిత్రియు వనముల కేగిరి

రాముఁడు ప్రథమావిభక్తి. దీనిపై 'ను' అను సముచ్చయము చేరుటచే నిది ద్రుతాంతమైనది కాని యిది ప్రథమావిభక్తియే ద్వితీయావిభక్తి కాదు ద్వితీయయైనచో 'రాముని' అని ఉండును. కర్త ప్రథమావిభక్తిలో నుండును గదా

d) ఒక వాక్యములో క్రియకు రెండుగాని అంతకు మించి గాని కర్త లున్నప్పుడీ సముచ్చయము వాడఁబడును

ధర్మజుఁడును - భీముఁడును - కిరీటియు - నకులుఁడును - సహదేవుఁడును - ద్రౌపదియు నడవుల కరిగిరి

ఇంగ్లీషులో And అను నర్థము నిచ్చును

నీవును వాఁడును పరుగెత్తుఁడు

కొందఱు 'నీవున్ను వాడున్ను' అని వ్రాసెదరు అది తప్పు 'న్ను' ఎట్లు వచ్చును? 'ను' గదా సముచ్చయము

6 అసమాపకక్రియలలో చున్నంత - దున్నంత - అన్నంత - అనన్నంతములు ద్రుతాంతములు

వ్రాయుచుఁ - చదువుచుఁ - కొట్టుచుఁ చున్నంతములు

వ్రాయుడుఁ - చదువుడుఁ - కొట్టుడుఁ దున్నంతములు

వ్రాయఁ-చదువఁ-కొట్టఁ-కొట్టఁగఁ-కొట్టఁగాఁ-అన్నంతములు.

వ్రాసినఁ చదివినఁ - కొట్టినఁ ఇత్యాదులు

7. అందముగా - భాగుగా - రమ్యముగా - పెద్దగ - చిన్నగ - రాగముగా ఇవ్వర్థమున 'గా' 'గ' చేరిన క్రియావిశేషణములును ప్రకృత్యాదులు

బాగుగానుండెను - పద్యమును రాగముగా చదువుము

8 a 'ను' గాని 'ని' గాని చివరగల సమాపకక్రియలు ప్రకృత్యాదులు

అనఁగా I అన్నికాలములలోని ఉత్తమపురుషైకవచనములును II భూతతద్ధర్మకాలములలో పుం స్త్రీ నపుంసకైక వచనములును III భూతతద్ధర్మకాలములో నపుంసకలింగబహు వచనములును ప్రకృత్యాదులు అని యెఱుంగుఁడు

ఉత్తమపురుషైకవచనములు

వందుచున్నాను—వర్తమానకాలము
వందితిని—భూత
వందఁగలను—భవిష్యత్
వందుదును, వందెదను } — తద్ధర్మభూతాంతరము
వండను—వ్యతిరేకము

భూతకాలప్రథమపురుషైకవచనము నపుంసక బహువచనము:—

ఉదా వండెను వాఁడు వండెను అమె వండెను అది వండెను అవి వండెను

తద్ధర్మకాల ప్రథమపురుషైకవచనము, నపుంసక బహువచనము —

ఉదా వండును } పుం స్త్రీ లింగముల ఏకవచనము
వండెడిని
వండెదను } నపుంసకలింగైకవచన బహువచనము

b 'తక్ - గాతక్ - గావుతక్' అను ప్రత్యయములు గల ఆశీరాద్యర్థకము ద్రుతాంతము

వండుతక్ - వండుగాతక్ - వండుగావుతక్

9 నకారము 'ఇ - ఈ - ఐ' అంతములమీఁద 'ని గాను, 'అ - ఉ - ఎ మున్నగు తక్కిన అజంతములమీఁద 'ను గాను ఉండిన నుండవచ్చును

చూచితిక్ - చూచితిని
స్త్రీక్ - స్త్రీని
పైక్ - పైని } ద్రుతము 'ని గా నున్నది.

వండెదక్ - వండెదను
వండుదుక్ - వండుదును
వండెక్ - వండెను } ద్రుతము 'ను గానున్నది

తాక్ - తాను
నేక్ - నేను }

10 ద్రుతము అనఁగా వడిగలది అనఁగా వడిగాఁబోవున దని అర్థము. ద్రుతప్రకృతిక శబ్దములను ద్రుత ముంచిగాని తీసి వేసిగాని వ్రాయవచ్చును ద్రుతమును తీసివేసి వ్రాసినప్పు డది కళ యని యెంచరాదు

తరువాత — తరువాతక్ ఇట్లు రెండువిధముల వ్రాయవచ్చును. తరువాత-అని వ్రాసివపుడు ద్రుత మిచట లేదుగదా కనుక ఇది 'కళ అని యెంచరాదు ద్రుతప్రకృతిక మనియే తలఁపవలయును.

ద్రుతము లోపించుయున్నను అవసరము వచ్చినపు డిదిగో నే నిక్క-డనే ఉన్నాను జుమా అన్నట్లు వచ్చిచేరును

ఇట్లు ద్రుతాంతములు మూఁడువిధముల వ్రాయవచ్చునని తేలినది

1 పుస్తకముతోడ (ద్రుతము లోపించెను) } 10
2 పుస్తకముతోడక (ద్రుత మున్నది) } సూ.
3. పుస్తకమ తోడను ద్రుతమచ్చుతోఁగూడి ఉన్నది)

(9 సూత్రము)

11 చేను - పేను - బోను మున్నగు శబ్దములలో నున్న "ను" వర్ణమును జూచి ద్రుత మని తలంచి ఆ పదములు ద్రుత ప్రకృత ములే అని భావింపకుఁడు

అందలి 'ను' ద్రుతమైనచో 'ను లోపించినను "చేను" అను నర్థమును "చే" అనుసది యిచ్చునా? నా తోడక అనినను నాకోడ అనినను ఒకే అర్థమిచ్చుచున్నట్లు 'చే అనినను 'చేను అనినను ఒకే అర్థ మిచ్చుచున్నదా? లేమ కాన ఆ పదములందలి 'ను ద్రుతము కాదు మతియు ఆ శబ్దములు ప్రథమావిభక్తులు కాన కళలే నే అనినను నేక అనినను నేను అనినను ఒకే అర్థ మున్నది గాన అది ద్రుత ప్రకృతికము

12 అని, కని పని తిని మున్నగునవియు కళలే చివరనున్న 'ని అనుదానిం జూచి ద్రుత మని భ్రమింపకుఁడు. ద్రుతమైనచో దానిం దీసివేసినను అర్థము మాఱకుండ వచ్చునుగదా

ఇట్లు ద్రుతాంతముల నెఱింగి యుండుఁడు దీనిప్రయోజనము చాలఁ గలదు

అభ్యాసము

1 ద్రుతము దగ్గిరప్రకృతికమా వీని భేద మేమి ?
2 ద్రుతమునీ ద వే యచ్చు లుండును ?

3 ద్రుత ప్రకృతిక పదముల నెన్నివిధముల వాక్యమచ్చును ?

4 ఎన్నియో వాక్యము లున్నవిగదా అం దేవి ద్రుతాంతములో లెలియు లెట్లు ?

5 అవ్యయములను ద్రుతాంతముల నొప్పగింపుఁడు

6 అసమాపకక్రియలలో నేవి ద్రుతాంతమిలు 7

7 I దశరథునికి నలుగురు కొడుకులు II నన్ను రాముఁడు రక్షించునుం III నీవు దేవుని ప్రార్థింపుము IV కష్టములను అతఁడు దొలగించెడినుం V పారమును శ్రద్ధతో చదువుముం

ఇందలి ద్రుతప్రకృతికముల నిరూపింపుఁడు

8 క్రియావిశేషణమైన ద్రుతాంతమున కుదాహరణ మిమ్ము

మూఁడవ పాఠము

కళలు

1 ద్రుతము చివర లేని పదములు కళలు అనఁబడును

2 (a)ప్రథమావిభక్తికళ

ఁడు ము, వు, లు ఇవి ప్రథమావిభక్తి ప్రత్యయములు ఇవి చివర గల విశేష్య-విశేషణ - సర్వనామ పదములు ప్రథమావిభక్తులుగాన అవి కళలు

రాముఁడు వనము వస్తువు బల్లలు మొదలైనవి

(b) డు ము వు లేకున్నను తెలుఁగునామములు ప్రథమావిభక్తులే కాననామవాచకములు ద్వితీయాదివిభక్తులు చేరనపు డవి కళలే సాధారణముగా అచ్చుతెలుఁగుపదములకు 'ఁడు, ము వు' చేరవు

గోడ కుక్క బంతి త్రాడు తాయి బల్ల బడి కప్ప కాకి కోతి మొదలైనవి కళలు

అనగా ఒకదానియొక్క పేరు మొదట ప్రథమలోనే ఉండును గాన అట్టివి కళలు.

(c సంబోధన ప్రథమావిభక్తియు కళయే
ఓ రామా, ఓరి రామా ఓయి రామా, ఓసి సీతా మొదలైనవి.

(d) అది అవి ఇది ఇని ఏది ఏవి అన్ని ఇన్ని ఎన్ని వాడు వారు వారలు వాండ్రు నీవు మీరు మీరలు ఆమె ఆపె, ఒకటి, రెండు మూడు మొదలైన సంఖ్యావాచకములు ఇవన్నియు, సర్వనామములు ప్రథమా విభక్తులు కళలు

3. కూర్చి గుఱించి, కై పట్టి యొక్క ఈ వ్యయములు చివరగల విశేషణ విశేష్య సర్వనామములు కళలు,

రాముని గూర్చి రాముని గుఱించి, నన్నుఁ గూర్చి (ద్వితీయ)

రామునికై బలవంతునికై వానికై (చతుర్థి)

రామునిబట్టి నిన్నుఁబట్టి (పంచమి)

రామునియొక్క బలవంతునియొక్క నా యొక్క (షష్ఠి), మొదలైనవి కళలు

4 అక్కటా ద్యవ్యయములు కళలు

అవి. a అక్కట అకట, అక్కటా అకటా కటా కట్టా, కటకటా అయ్యో, (b ఆహా ఔరా జౌర బళీ బలే (c) అప్పుడు, అపుడు ఇప్పుడు ఇపుడు ఎప్పుడు ఎపుడు ఏల ఏలా ఇంచుక కొంచెము మిక్కిలి రవ్వంత కాఁబట్టి (d అ ఎ ఏ (e కాని. (f) అఁట కద కదా కాదే కాదా g కాక మొదలైనవి.

a అక్కట మొదలు అయ్యో వఱకున్న వానిని కష్ట ములు వచ్చినపుడు వాడుదురు ఉదా అక్కటా సీత నడవికిఁ బంపెను అయ్యో ఎంకష్టము వచ్చినది

b ఆహా మొదలు బలే వఱకు సంతోషము వచ్చినపుడు వాడుదురు ఉదా బలే నేను ప్యాసయితిని బోరా నాకు నూటికి నూఱు మార్కులు వచ్చెను

c వీని కుదాహరణముల మీరే చెప్పుఁడు

d అ ఎ ఏ —వీనిని ఏవార్థకము లందురు ఇవి విశేష్య విశేషణ సర్వనామములమీఁదఁ జేరును అప్పు డవి నిశ్చయము నిస్సందేహము అను నర్థములఁ దెలుపును.

రాముఁడ నాదేవుఁడు (రాముఁడు + అ = రాముఁడ)
రాముఁడే పరమదైవము రాముఁడె నిన్ను రక్షించును
బలవంతుఁడే గెలుచును నేనే చెప్పితిని నీవే అడిగితివి.
మొదలైనవి

రాముఁడ రాముడే రాముఁడె అన్నప్పుడు నిజముగా రాముఁడే ఇతరుఁడు కాఁడు అని నిశ్చయమును దెలుపును

(e) కాని —నేను వెళ్ళితిని కాని పని కాలేదు. వాఁడు చెప్పెనుకాని ఆయన వినలేదు నీ వంటివి కాని నేను వినలేదు. నీవు చూచి కాని అడుగవద్దు

(f అఁట కద కదా కాదే కాదా — వీనిని విశేష్య, విశేషణ, సర్వనామముల మీఁదనే కాక క్రియలమీఁదను చేర్చి వాడుదురు అప్పుడు సాధారణముగా గద గిదా గాదే గాదా అని గ కారముగా నుండును

రాముఁడఁట పలికినది వాడఁట రాజు.

రాముఁడు గదా దేవుఁడు నీవు గదా నిన్న ఉన్నది

ఇఁక క్రియలమీఁద –వచ్చితినిగదా రాఁడఁట, చెప్పితివిగదా మొదలైనవి.

g) కాఁక -ఇది విశేష్య విశేషణ సర్వనామములపైఁ జేరును అపుడు 'గాఁక' అగును

ఇవిగాఁక తక్కినవి రాముఁడు గాఁక మిగిలినవా లేగవచ్చును

5. ఇగంత అ కాంత అసమాపక క్రియలు కళలు

అని విని కని, కనుఁగొని వచ్చి చూచి చదివి మొదలైనవి ఇగంతములు

విని చివర 'ని' ఉన్నదిగదా కనుక ద్రుతప్రకృతిక మని భ్రమింపకుఁడు.

అనక, వినక, చూడక రాక చదువక మొదలైనవి అకాంతములు

అనక౯ వినక౯ ఇట్లు నకారము చేర్చి వ్రాయరాదు పదవిభాగము చేయరాదు

6. 'ను' గాని ని గాని చివరలేని సమాపక క్రియలు కళలు

౧ వండుచున్నాఁడు వండుచున్నారు. వండుచున్నావు వండుచున్నాము. వండుచున్నది. వండుచున్నవి మొదలైనవి వర్తమానార్థకములు

౨ వండిరి వండితివి వండితిమి భూతార్థకములు

3 వండఁగలడు వండఁగలరు వండఁగలము. వండఁగలవు. వండఁగలము. భవిష్యదర్థకములు.

౪. వండుదురు వండుదువు వండుదుము తద్ధర్మార్థకములు.

౫ వండెదరు వండెదవు. వండెదము. తద్ధర్మరూపాంతరములు.

౬ వండఁడు వండరు వండదు. వండవు. వండము. వ్యతిరేకార్థకములు.

౭. వందును. ప్రార్థనార్థకము

౮ వండకుము వ్యతిరేక ప్రార్థనార్థకము

అర్థము కలది అర్థకము వర్తమానార్థము కనది కనుక వర్తమానార్థక మంటిమి వర్తమానకాల మన్నను వర్తమానార్థక మన్నను ఒక్కటే.

పై నిచ్చిన రూపములలో అన్నిలింగములు వచనములు కలవు. సరి చూచుకొనునది

౯ 'కాక ఇది తద్ధర్మరూపములపైఁ జేరిన ఆశీరాద్యర్థక మగును అది కళ సాధారణముగా 'గాక అని క్రియపై నుండును.

వండునుగాక వండుచువుగాక వండెదవుగాక మొదలైనవి

వండును ప్రకృతికృతికమైనను దీనిపై 'గాక చేరుటచే గాక కళగాన 'వండునుగాక అను క్రియ కళయైనది

4 వ సూత్రమందలి 'కాక' వంటిది కా దిది ఇది ఈ సమాపక క్రియమీఁద మాత్రమే చేరి ఆశీరాద్యర్థక మగును

భగవంతుడు నిన్ను రక్షించుగాక మొదలైనవి

7 ధాతుజవిశేషణములు కళలు

వండుచున్న వాడిన వండఁగల వండు వండెడు, వండెడి వండని, వండినయతఁడు, వండుచున్నయతఁడు మొదలైనవి వండునతఁడు అనినపుడు నకారము సూత్రమువలన వచ్చును

(9 పా. 14 వ సూ. చూడు)

8. చేను మ్రానుపని గని, కన్ను మిన్ను మొదలగునవి ప్రథమావిభక్తులు గాన కళలు ను ని అంతము నున్నదని ద్రుత ప్రకృతిక మనుకొనరాదు

9 కళలు ద్రుతప్రకృతికములు కావు ద్రుతప్రకృతికములు కళలు కావు

అనఁగా కళాపదములపై ద్రుత ముంచరాదు ద్రుతప్రకృతికముల ద్రుతమునుమాత్రము లోపింపఁజేసిన నది కళగాదు

వినిఁ చూడకఁ, అని ద్రుత ముంచి వ్రాయరాదు.

వినుచు చూచుచు నావలన ఇవి దుర్గితప్రకృతికములే ద్రుతములోపించియున్నది ద్రుతము లేదని కళగా భావింపరాదు

అభ్యాసము

1 కళల నెట్లు కనుఁగొందువు?

2 అవ్యయములలోని కళల నొప్పగింపుము

3 ఏ అసమాపకములు కళలు?

4 కం విన దగు నెవ్వరు చెప్పిన
వినినంత నె వేగపడక వివరింప దగుఁ
కని కల్ల నిజము తెలిసిన
మనుజు డెపో నీతిపరు డు మహిలో సుమతీ
ఇందలి కళల ద్రుతప్రకృతికముల విభజింపు డు

5 I నీవు ఎల్లప్పుడు సత్యమునే పలుకుము II దానిచేత వచ్చు లాభ మేమి? III నీకుఁ దెలియదా? IV నీవు చెప్పుము V నేను చెప్పనుగాని వా డు చెప్పును ఇందలి కళాద్రుతాంతములఁ గనుఁగొనుఁ డు

6 కాక కాని గదా ఆ ఏ వీనిని వాక్యములలో ఉపయోగింపుఁడు

నాల్గవ పాఠము

అచ్చుసంధి

అచ్చునకు అచ్చు పరమైనచో నెట్లు వ్రాయవలయునో ఈ పాఠమున వ్రాసెదను దానిపేరే అచ్చుసంధి కళాపదములలోనే అచ్చున కచ్చు పరమగునది

1 2

రాముఁడు - అనెను

రాముఁడు డ్ + ఉ = డు కాన ఉకారము చివర నున్నది. ఉకారమునకు అనెను అను పదమందలి 'అ కారము పరమైనది

'అ కారము పరమైన అచ్చు — పరస్వరము

డు లోని 'ఉ కారము పూర్వమందలిఅచ్చు—పూర్వస్వరము

'సంధి అన్నప్పుడు పూర్వస్వరము లోపించి ఆ స్థానమున పరస్వరము నిలుచును అని పెద్దలు నుడివిరి

1 ఉకారమునకు అచ్చు పరమైన తప్పక పూర్వస్వర మగు ఉకారము లోపించును ఉదా రాముఁడు - అనెను

రాము డ్ + అనెను ('అ పర మగుటచే 'డు లోని 'ఉ' లోపించెను)

2 హల్లులపై అచ్చున్న రెండు సైక్య మగును విడివిడిగా నుండవు (ఈ మాటను నుఱువరాదు)

హల్లు హల్లనఁగా అచ్చులేనివి అల్లని అర్థము డ్ హల్లులు.

రాముఁడ్ + అనెను = రాముఁ డనెను (డకార

రాముఁడు + ఆగడు = రాముఁ డాగఁడు

రాముఁడు + ఇతఁడు = రాముఁ డితఁడు

రాముఁడు + ఈఁదెను=రాముఁ డీఁదెను
రాముఁడు + ఉండెను } రాముఁ డుండెను.
రాముఁడ్ + ఉండెను }
రాముఁడు + డూదెను=రాముఁ డూదెను
రాముఁడు + ఎగిరెను=రాముఁ డెగిరెను
రాముఁడు + ఏలెను=రాముఁ డేలెను
రాముఁడు + ఐదిచ్చె=రాముఁ డైదిచ్చె
రాముఁడు + ఒప్పెను=రాముఁ డొప్పెను
రాముఁడు + ఓడెను=రాముఁ డోడెను
రాముఁడు + ఔననె=రాముఁ డౌనన

ఇట్లు డకారమున కే యవచ్చు పరమైనను ఉకారము తప్పక లోపించును దీనినే 'ఉకారమున కచ్చుపరమైన సంధి నిత్యము' అనుట

సంధిలో అచ్చు అన్నప్పుడు ఋ ౠ ఌ ౡ గాక తక్కిన వానిని గ్రహింపవలయును ఇవి సంధిలో హల్లులవంటి వగును

రాముఁడు + ఋషి = రాముఁడు ఋషి అనియే అగును మార్పులేదు ఋ ౠ ఌ ౡ మొదటగల పదములు లేవు

3 (ఉకారమునకుఁ గాక) మిగిలిన అచ్చులకు అచ్చు పరమైనచో రెంటినడుమ య కారము ఆగమం బగును (రెండచ్చు లొక చోట నుండవుగదా విశేషము లున్న గ్రాసెదను)

అ ఆ ఇ ఈ ఊ, ఎ ఏ, ఐ ఒ ఓ ఔ వీనికి అచ్చులు పరమైనచో ఆ పూర్వస్వరము పరస్వరము నడమ 'య్' వచ్చి నిలుచును.

అన్న + ఎవడు . అన్న + య్ + ఎవఁడు ('న లోని అకార మునకు ఎవఁడు లోని 'ఎ' కారమునకు నడుమ 'య్' వచ్చినది).

అన్నయెవ డు (2వ సూత్ర ప్రకారము య కార ఎ కారములు కలిసెను)

రావా-ఇపుడు . రావా-య్ ఇపుడు=రావా యిపుడు.

బడి-ఎక్కడ . బడి-య్-ఎక్కడ=బడి యెక్కడ.

స్త్రీ-ఇచ్చెను స్త్రీ య్-ఇచ్చెను=స్త్రీ యిచ్చెను

ఇందూ-అనెను ఇందూ-య్-అనెను—ఇందూ యనెను.

నీవే + అడిగితివి=నీవే యడిగితివి

ఎవఁడో-ఒకఁడు=ఎవఁడో యొకఁడు మొదలైనవి

4 యకారాగమము పూర్వపదము కళగా నున్నప్పుడు, కళగా నున్నను ఉకారము లేనప్పుడే అని మాత్రము గట్టిగా జ్ఞప్తియం దుంచుకొనవలయును.

దొంగ ఉబ్బలివలె ద్రుతము లోపించిన ద్రుతప్రకృతిక పదము లున్నచో యకారము ఆగమము చేసి వ్రాయరాదు

నాతోడ — ఉండెను నాతోడ యుండెను అని యకారాగ మము చేయరాదు 'నాతోడ ద్రుతప్రకృతికముగాని కళకాదు. గదా కళయైననే యకారాగమము

కళయైనచో చేయవచ్చునని 'రాముఁడు + అడిగెను' అని యుండఁగా రాముఁడు యడిగెను అని వ్రాయరాదు రాముఁడు కళయైనను ఉకారాంతముగాన యకారము రాదు పూర్వ స్వరము ఉకారము కానప్పుడే యకారాగమము ఉకారము పూర్వస్వరమై దానికి అచ్చుపరమైన ఉకారము లోపించునుగదా అప్పుడు రాముఁ డడిగెను అని యుండవలయును (ఈ విషయ మెంతచెప్పినను పునరుక్తి గాదని మా పండితులకుఁ దెలియును)

5. అచ్చు ఆదిగల ప్రత్యయము పరమైనచో పూర్వమందే యచ్చున్నను అది లోపించును

ఇ ఇంచు ఇతి ఎడు ఎడి మొదలైనవి అచ్చు ఆదియందుగల ప్రత్యయములు

ఉదా వండు + ఇ=వండి వండు + ఇంచు=వండించు వండు + ఇతి=వండితి వండు + ఎడు=వండెడు మొదలైనవి

8 ఎడు — కొలఁతను దెలుపు ప్రత్యయము ఇది పర మగుచో పూర్వమం దున్న 'లి' లోపించును దానికి వెనుక నున్న అచ్చుకూడ 5 వ సూత్రప్రకారము లోపించును

దోసిలి–ఎడు దోస్ + ఎడు ('లి' లోపించెను 'లి' కి వెనుక నున్న 'సి' లోని ఇకారముకూడ లోపించెను) దోసెడు (2–వ సూత్రప్రకారము)

పిడికిలి – ఎడు=పిడికెడు, సందిలి – ఎడు=సందెడు గుప్పిలి – ఎడు = గుప్పెడు మొదలైనవి బుట్ట – ఎడు . బుట్ట్–ఎడు = బుట్టెడు (ఎడునకు పూర్వమందు 'లి' లేమి గాన 'లి' లోపించెనని చెప్పనక్కఱలేదు. ఎడు నకు పూర్వమం దే యచ్చునను లోపించును గాన 'ట్ట' లోని ఆకారము లోపించె)

గోనె–ఎడు= గోనెడు (గోనెలోని ఎ కారము లోపించె)

వీసె – ఎడు=వీసెడు పుట్టి + ఎడు – పుట్టెడు (ఇకారము లోపించెను)

7 'అందు అను నప్తమీ విభక్తి ప్రత్యయము 5 వ సూత్ర మునకు కట్టుబడదు ఉదా హరి - అందు=హరి యందు (పూర్వ స్వరము లోపింపలేదు. యకార మాగమమైనది).

వారుల – అందు హరుల్–అందు=హరులందు (పూర్వస్వర లోపము) హరులయందు (యకారాగమము)

వనము – అందు వనము - ఱ - అందు=వనమునందు (నకారాగమము) వనము–అందు=వనమందు (పూర్వస్వరలోపము)

8 అచ్చు ఆదియందు గల ఆమ్రేడితము పరమగునపుడు పూర్వాచ్చు లోపించును

ఔర + ఔర ఔర యను పదమును రెండవసారి గూడ నంటిని ఆ రెండవసారి యున్నదాని కిచట ఆమ్రేడిత మని పేరు ఆ ఆమ్రేడితము పరమగుచో పూర్వమం దే యచ్చున్నను అది లోపించును

ఔర–ఔర ఔర్ + ఔర=ఔరౌర

ఎట్టూ–ఎట్టూ ఎట్ట్ + ఎట్టూ=ఎట్టెట్టూ

ఆహా–ఆహా ఆహ్ + ఆహా=ఆహాహా

ఓహో–ఓహో . ఓహ్ + ఓహో=ఓహోహోహో మొదలైనవి

9 'ఏమి' గణము నందలి ఇకార మచ్చు పర మగునపుడు వికల్పముగా లోపించును.

వికల్పముగా లోపిం మనుటచే లోపించియు లోపింపకయు నుండు నని భావము. లోపించినపుడు 2 వ సూత్రము పట్టును లోపింపనపుడు 3 వ సూత్రప్రకారము య కార మాగమముగా వచ్చిన పిదప 2 వ సూత్రము పట్టును

ఏమి ఏది ఏవి ఆది అవి ఇది, ఇవి, మఱి–ఇవి ఏమిగణము

ఏమి–అడిగెను ఏమ్–అడిగెను (ఇ కారము లోపించెను) ఏమడిగెను (2 వ సూత్రప్రకారము)

లోపింపనపుడు ఏమి–అడిగెను ఏమి – య్ – అడిగెను (3 వ సూత్రప్రకారము య్ వచ్చెను) ఏమి యడిగెను (2 వ సూత్రము యకార ఆకారములు య).

లోపించినది	లోపింపనిది
ఏది – ఇచ్చెను = ఏదిచ్చెను	ఏదియిచ్చెను
ఏవి – అడిగితివి = ఏవడిగితివి	ఏవియడిగితివి
అది – ఎప్పుడు = అదెప్పుడు	అదియెప్పుడు
అవి – ఏవి = అవేవి	అవియేవి
ఇది – ఆడెను = ఇదాడెను	ఇదియాడెను
ఇవి – ఎక్కడ = ఇవెక్కడ	ఇవియెక్కడ
మతి – ఎచ్చట = మతెచ్చట	మతియెచ్చట

10 మధ్యమ పురుషక్రియలతుది ఇకార మచ్చు పర మగు నపుడు లోపించును

వండితివి – అనెను + వండితివ్ + అనెను = వండితి వనెను

వండితిరి – అట + వండితిర్ + అట = వండితిరట.

లోపించు ననుటచే తప్పక లోపించు నని భావము కాన వండితివి యనెను వండితిరి యట అని వ్రాయరాదు

1 ప్రథమోత్తమ పురుషక్రియల తుది ఇకారము అచ్చు పరమగునపుడు వికల్పముగా లోపించును

ఈ పాఠమున కళాపదములనే తీసికొనవలయును గదా

క్రియల తుది ఇకార మనుటచేత ఇకారాంతక్రియలనే తీసికొన వలయును తక్కినవాని నిట తీసికొనరాదు ఉదా (వారు) వండిరి – ఇప్పుడు

వండిర్ – ఇప్పుడు = వండిరిప్పుడు (ఇకారలోపము)

వండిరి యిప్పుడు (ఇకారము లోపింపలేదు 2 వ సూత్రము వచ్చును)

చూచితిమి + అందఱము చూచితి మందఱము చూచితిమి యందఱము మొదలైనవి

(ఉకారమునకు మాత్ర మచ్చుపరమైన సంధిచేసి మిగిలినవానికి యకారాగమము చేసివా)యుట ప్రస్తుతము నేర్చుకొనుఁడు.)

అభ్యాసము

1 నిత్యసంధి వై కల్పికసంధి వీని కుదాహరణముల వా)యుఁడు

2 పూర్వాచ్చు ఎప్పుడు లోపించును ఎప్పుడు లోపింపదు?

3 యకారాగమ మెప్పు డెప్పుడు?

4 I మీరు యిప్పుడు బాగుగా చదువుకొనుఁడు II బడికివచ్చి అల్లరి చేయరాదు. III వీడు మంచివా డు అన్న పేరు తెచ్చుకొనుము IV చెడ్డపేరు యెంతలో వచ్చును!

ఇందలి తప్పుల సవరింపుఁడు

5 దోసెఁడు వీఁటివి అ దేమి చూచితి వఁట – ఇందలి సంధుల విడదీసి మాత్రములం చెప్పుఁడు

ఐదవ పాఠము

ద్రుతప్రకృతికసంధి

(అచ్చుపరమైన)

రెండవ పాఠమును ఒకసారి మఱలఁ జదివి యీ పాఠమును నేర్చుకొనుఁడు.

1 ద్రుతప్రకృతికమునకు అచ్చు పరమగునపుడు ద్రుతము లోపింపదు.

ద్రుతము స్వేచ్ఛగా లోపించునుగాన అచ్చు పరమగునపుడు మాత్రము లోపిందియుండరాదు అదివఱకు లోపించియున్నను

వచ్చి తీఱవలసినదే. ద్రుతము వచ్చిన పిదప నది అచ్చుతో కలిసి కొనును పొల్లుహల్లును అచ్చును విడిగా నుండవుగదా.

ఉదా నాతో – అనెను, నాతో్ + అనెను (అచ్చు పరమగుటచే ద్రుతము వచ్చినది), నాతో ననెను (నకార అకార ములు న)

'నాతో యనెను అనరాదు ఎందువలన నందురా? యకార మెప్పుడు వచ్చునది? అచ్చున కచ్చు పరమైనపుడుగదా ఇక్కడ నకారమున కచ్చుపరమైనదిగాన యకార మెట్లువచ్చును? నాతో అన్నప్పుడు నకారము లేదందువా? 'నాతో' ద్రుత ప్రకృతికముగాన అచ్చు పరమగునప్పుడు నకారము ఉండవలసినదేకదా లోపింపరాదు కనుక 'నాతో యనెను అనరాదు కావుననే కళాపదముల కచ్చు పరమగునపుడు యకారాగమ మని 4 వ పాఠమున చెప్పితిని ఎన్ని సారులు చెప్పినను బాలురకీ తప్పు పడుచునే యుండు నని యింతగా చెప్పుచుంటిని

అందువల్ - అడిగితి అందువలన నడిగితి (నకార అకార ములు 'న)

తప్పు { అందువలన యడిగితి (యకారాగమము లేదు)
అందువలన అడిగితి (నకారము వచ్చునుగాన - నకారము అచ్చు విడివిడిగా నుండవు)

కొందఱు బాలురు 'అందువల నడిగితి అని వ్రాసెదరు అట్లు వ్రాయరాదు 'వలన' అను ప్రత్యయములో 'న' ఒకటి దానిపై (్) నకారమొకటి, రెండు నకారములు కనబడుచుండెఁగదా 'అందువలనడిగితి అనునప్పుడు రెండునకారము లేవి? అచ్చువచ్చి తనకు పూర్వమందున్న (్) ద్రుతముపైఁ బడునుగాని ద్రుతమును

గూడ నెట్టివేసి ద్వితీయమునకు పూర్వమంచున్న 'న అను నక్షరము వై బడదుగదా

'బాగుగా యుండును అనియు వ్రాసెదరు అట్లు వ్రాయరాదు. 'బాగుగా' ద్వితీయైకవ'చనము తెలుఁగులో యకార మాదియందు గల పదములు లేవు అట్లున్నచో అవి అచ్చులుగాని యకారములు కావు కాన 'బాగుగా ఉండును అని నవరించుకొని కనఁబడని ద్వితీయమును దెచ్చుకొని ద్వితీయమును ఉకారముతో కలిపి బాగుగా నుండును అని వ్రాయవలయును 'కార్' అనునది 'గార్' అయినది (చూడు 2 పాఠము 7 వ సూత్రము)

2 చున్నంతమునను విభక్తిప్రత్యయములను ద్రుతమునకు పూర్వమం దున్న ఉకార మచ్చుపరమగునపుడు వైకల్పికముగా లోపించును 'ఉ కారము లోపించుచో ద్రుతముగూడ లోపించును. ఉకారము లోపింపనిచో ద్రుతము లోపింపదు

ద్రుతమునకు పూర్వమందున్న ఉ కారముగల ప్రత్యయములు 'నున్ — ద్వితీయ, కొఱకున్ — చతుర్థి కున్ — షష్ఠి అందున్ — సప్తమి ఈ నాలుగు ప్రత్యయములలోను వెల్చుచున్ — వందుచున్ అను చున్నంతాసమాపక క్రియలలోను ద్రుతమునకు పూర్వమం దున్న ఉ కారము వికల్పముగా లోపించును ఉకారము లోపించిన ద్రుతము లోపించును గాన మిగిలిన హల్లుతో అచ్చును కలుపవలయును ఉ కారము లోపింపనిచో ద్రుతముతో అచ్చును కలుపవలయును.

ధనమునున్ + అడిగితి
ధనమును — అడిగితి (నున్‌లోని 'ఉన్' లోపించెను)
ధనము నడిగితి (ఉకారము లోపించినరూపము)
ధనమును నడిగితి (ఉకారము లోపింపనిరూపము)

	ఉకారలోపము	లోపింపనపుసూపము
నాకొఅకుఁ + ఇచ్చె	నాకొఅకిచ్చె	నాకొఅకునిచ్చె
నాకుఁ + ఇచ్చె	నాకిచ్చె	నాకునిచ్చె
నాయంచుఁ + ఉండె.	నాయంచుండె	నాయందునుండె
చదువుచుఁ + ఉండె	చదువుచుండె	చదువుచునుండె

ఇట్లు రెండువిధముల వ్రాయవచ్చును

3 'నిఁ – కిఁ' అను విభక్తి ప్రత్యయములలోని ఇకారము మూడ అచ్చుపరమగునపుడు వికల్పముగా లోపించును

అనఁగా 2 వ సూత్రమందలి 'నుఁ – 'కొఅకుఁ – కుఁ – అందుఁ – చుఁ అనువాని 'ఉఁ వికల్పముగా లోపించునట్లు 'నిఁ – (ద్వితీయ) 'కిఁ – షష్ఠి ప్రత్యయముల 'ఇఁ వికల్పముగా లోపించు నని భావము

దానినిఁ – ఇచ్చె

దానిఁ – ఇచ్చె (నిఁ లోని 'ఇఁ లోపించెను)

దాని – నిచ్చె

దానినిఁ – ఇచ్చె

దానిని – నిచ్చె (ఇఁ లోపింపలేదు)

వానికిఁ – ఇచ్చె

వాని–కిచ్చె (ఇఁ లోపించినరూపము)

వానికి–నిచ్చె (ఇఁ లోపింపనిరూపము)

4 ఇఁకఁ – ఇఁగఁ – ఎట్లకేలకుఁ – ఏట్లకేనిఁ అని వానికిని అచ్చు పరమగునపుడు ద్రుతము ద్రుతపూర్వమందలి అచ్చు వికల్పముగా లోపించును

ఇఁకఁ - ఇఁగఁ రెంటికిని ఇఁకమీఁద టని అర్థము.

ఇఁకఁ + ఏమి భయము

ఇఁక నేమి భయము (అఁ లోపింపలేదు)
ఇఁకేమి భయము (అఁ లోపించెను)
ఇఁక అనునదే ఇంక అగును
ఎట్టకేలకుఁ - ఇచ్చె
ఎట్టకేలకు నిచ్చె - ఎట్టకేల కిచ్చె
ఎట్టకేనిఁ - ఇచ్చె
ఎట్టకేని నిచ్చె - ఎట్టకే నిచ్చె
ఇట్లు రెండు విధముల వ్రాయవచ్చును.

ఇక్కడ నొక్క సంగతి గమనింపవలయును 1-వ సూత్రమున అచ్చుపరమైన ద్రుతము లోపింప దని చెప్పి 2 3 4 సూత్రాలలో వికల్పముగా లోపించునని చెప్పితిమి గమనింపవలసిన దేమనఁగా 2 3 4 సూత్రాలలో చెప్పిన వానికి మాత్రమే వికల్పముగా ద్రుతము లోపించు వనిన మిగిలిన యేయొక్క ద్రుతప్రకృతిక పదమునకును అచ్చు పరమైన ద్రుతము లోపింపదని యెఱుంగుఁడు.

అభ్యాసము

1 ద్రుత ప్రకృతికమున కిచ్చు పరమైన పెట్లు వ్రాయవలెను ఎట్లు వ్రాయరాదు? ఉదాహరణ సహితముగా వ్రాయుఁడు

2 అచ్చు పరమైనపుడు ద్రుతము లోపించునా ? ఏ పదములకు లోపించును? వేనికి లోపింపదు ?

3 సవరింపుము — 1 నాలో యిపుడు వానిని అంపుము 2 డబ్బును యిచ్చివేసెదను 3 ఇందుకు అనుమానము ఎందుకు ? 4 నన్ను ఇపుడు నమ్ముము ఎట్టకేలకు అతనిని ఒప్పించెను

4. విడదీసి సంధిసూత్రములు వ్రాయుఁడు 1 వ్రాయుచుండెను 2 నాకంపెను 3 అడవిలో నుండెను 4 ఇంకెందుకు? 5 ఎట్టకే కొప్పుకొంటిని.

ద్రుతప్రకృతికసంధి

(పరుష సరళ స్థిరములు పరమైన)

1 ద్రుతప్రకృతికమునకు పరమైన పరుషములు సరళములగును పిదప ఆద్రుతము I అఱసున్నగాగాని II నిండుసున్నగాగాని III సంశ్లేషముగా గాని స్వత్వముగాగాని మాఱును

అచ్చుపరమైన ద్రుతము లోపింపరాదు దంటిని. అట్లే పరుషములు పరమైనను ద్రుతము లోపింపరాదు. లోపింపరాదు గాని ద్రుతము నాలుగు విధముల వేషాలు వేసికొనవచ్చును అనఁగా నాలుగు విధముల మాఱు నని భావము

ఏవా నాలుగు విధములు ?

I ఁ అఱసున్న

II. ం నిండుసున్న

III సంశ్లేషము సంశ్లేష మనఁగా పరమైన హల్లుతో కలిసి యుండుట

అనఁగా పరుషము సరళమై యుండును గాన ఆ సరళముతో ద్రుతము కలిసి ఒకే అక్షరముగాఁ గనఁబడుట

క్‌-జ్‌-డ్‌-ద్‌-బ్‌ ఇట్టి రూపములు

IV 'ను—ని అను రూపము స్వత్వము

ఈ నాలుగు విధములలో నేదో ఒకవిధముగా వ్రాయవచ్చు నని తెలిసికొనుఁడు.

పరుషములు— క చ ట త ప

సరళములు— గ జ డ ద బ

క —అతని + కొట్టెను

అతనికొట్టెను ('క' అను పరుషము 'గ' అను సరళముగా మాఱెను)

అతని ఁ గొట్టెను (ద్రుతము అరసున్న అయినది)

అతని ం గొట్టెను (ద్రుతము నిండుసున్న అయినది)

అతని ్గొట్టెను (ద్రుతము 'గొ' తో కలసి సంశ్లేష మయినది)

అతని ని గొట్టెను (ద్రుతము 'ని' అను స్వత్వము అయినది)

('ఇ ఈ ఐ ల పైనున్న ద్రుతము 'ని' గా మాఱును మిగిలిన అచ్చులపైనున్న ద్రుతము 'ను' గా మాఱును చూడు 2 వ చారము 9 సూత్రము)

చ —కలముచూచితి

కలముజూచితి (పరుషము సరళమైనది)

కలము ఁ జూచితి (అరసున్న)

కలము ం జూచితి (నిండుసున్న)

కలము ్జూచితి (సంశ్లేషము)

కలము ను జూచితి (స్వత్వము)

ట —దానికిటీక

దానికిడీక (టకారము డకారమైనది)

దానికి ఁ డీక (అరసున్న)

దానికి ం డీక (నిండుసున్న)

దానికి ్డీక (సంశ్లేషము)

దానికి ని డీక (స్వత్వము)

త.—ఎవరిగ్-టిట్టకు

ఎవరిగ్‌టిట్టకు (తకారము దకారమైనది)

ఎవరిఁ టిట్టకు (అఆసున్న)

ఎవరిం టిట్టకు (నిండుసున్న)

ఎవరిన్‌టిట్టకు (సంశ్లేషము)

ఎవరినిటిట్టకు (స్వత్వము)

ప -చదివెగ్ - పద్యము

చదివెగ్ బద్యము (పకారము బకారమైనది)

చదివెఁ బద్యము (అఆసున్న)

చదివెం బద్యము (నిండుసున్న)

చదివెన్‌బద్యము (సంశ్లేషము)

చదివెనుబద్యము (స్వత్వము)

పరుషములు సరళము లగు ననఁగా 'కాకు గా, చాకు జా, టాకు డా, తాకు దా, పాకు బా వచ్చు నని భావము

2 దీర్ఘాంతములమీఁది ద్రుతము నిండుసున్న గాదు.

చక్కఁగాగ్ బలికెను చక్కఁగాం బలికెను అనికాదు నాతోం బలికెను అని కాదు

3. ద్రుతము పరుషము రెండును మాఅవలసినదే లేదేని తప్పక పరుషమైనను సరళము గావలసినదే

తప్పురూపములు
- హరిగ్ + పొగడుము
- హరిఁపొగడుము (ద్రుతముమాతినది. పరుషము మాఅలేదు
- హరి పొగడుము (పరుషము పరమైన ద్రుతము లోపింపరాదు

వాడిక బొగడుము. ఇట్లు ద్రుతము వేఱుగా ఉండవచ్చును. కాని పరుషము మాత్రము సరళముగా మాఱక తప్పదు.

4 నేను తాను పదములకు పరుషము, పరమైన సంశ్లేష రూపము లేదు.

తాను - పిలిచె నేను - పిలిచితి
తాన్బిలిచె, నేన్బిలిచితి అనరాదు
తాఁ బిలిచె నేఁ బిలిచితి
తాను బిలిచె, నేను బిలిచితి } అనవలయును

తాం బిలిచె-నేం బిలిచితి అనరాదు 2 వ సూత్రమున దీర్ఘ ముపై ద్రుతము బిందువుగా మార దని చెప్పితిమిగదా

5 (సిద్ధ) సరళము పరమైన ద్రుతము I నిండుసున్నగాఁ గాని II సంశ్లేషముగాఁగాని III. స్వత్వముగాఁగాని IV లోపించిగాని ఉండును

సిద్ధసరళము ఆదేశసరళము అని సరళములు రెండు రకములు శబ్దము పుట్టుకలోనే ఉన్నది సిద్ధసరళము గురువు, గాజు, జోడు, బడి డంబము, దడ మొదలైనవి

ఆదేశ మనఁగా అక్షరమును బోఁగొట్టి మరొక అక్షరము వచ్చుట. కాన 1 వ సూత్రప్రకారము పరుషము సరళమైనచో అట్టి సరళమును ఆదేశసరళ మందురు వానిం బిలిచితి, నన్నుం గాంచెను, వానిం దన్నితి పిలిచితి కాంచెను తన్నితి అనువాని పరుషములు బిలిచితిని గాంచెను, దన్నితి అని మాఱెను అనఁగా పరుషములకు సరళము లాదేశము లైనవని భావము

గ— వీచెఁ — గాలి
వీచెం గాలి (నిండుసున్న)

పీచెక గాలి – పీచెన్గాలి (సంశ్లేషము)
పీచెను గాలి (స్వల్పము)
పీచె గాలి లోపము - (ద్రుతములోపించెను)

పీచెకగాలి – అని నకారమును విడిగాను వ్రాయవచ్చును. దీనిని సంశ్లేషము క్రింద లెక్కవేయవచ్చును ఉచ్చారణమునను భేదము లేదుగదా అచ్చుపరమైనపుడు పొల్లుహల్లు విడిగా నుండరా దంటిమి కాని హల్లు పరమైనపుడు విడిగా నుండరా దన లేదు గదా కనుక పీచెకగాలి పీచెన్గాలి ఎట్లైనను వ్రాయవచ్చును. అంతట నిట్లే యెఱుంగునది

జ —	వచ్చెక – జీతము	ఈ 5 విధములలో ఎట్లైనను వ్రాయవచ్చును
	వచ్చెంజీతము	
	వచ్చెను జీతము	
	వచ్చెక జీతము-వచ్చెన్జీతము	
	వచ్చెజీతము	
డ —	కొట్టెక – డంబము	
	కొట్టెండంబము	
	కొట్టెను డంబము	
	కొట్టెడంబము–కొట్టెనంబము	
	కొట్టడంబము	
ద —	పోయెక – దొంగ	
	పోయెందొంగ	
	పోయెనుదొంగ	
	పోయెక దొంగ–పోయెన్దొంగ	
	పోయెదొంగ	

బ — చూచిక్ — బడి
చూచితింబడి
చూచితిని బడి
చూచితిక్ బడి — చూచితిన్బడి
చూచితి బడి

6 స్థిరము పర మైనపుడు ద్రుతము I సంశ్లేషముగాఁగాని, II స్వల్పముగాఁగాని III లోపించిగాని ఉండును

పరుషసరళములుగాక తక్కిన హల్లులు స్థిరములు

తన్నెక్ —ఖరము
తన్నె న్ఖరము
తన్నెను ఖరము
తన్నె ఖరము

కాలెక్ నాలుక వింటిక్ మాట
కాలె న్నాలుక వింటి న్మాట
కాలెను నాలుక వింటిని మాట
కాలె నాలుక వింటి మాట

ఇల్లే తక్కినవానిని నెఱుంగునది —
బాలుఁడు గమనింపవలసినది —

7 అచ్చు పరమైనవుడు ద్రుతమునకే మార్పులేదు పరుషములు పరమైనపుడు ద్రుతమునకు లోపము లేదు సరళ స్థిరములు పరమైనపుడు ద్రుతమున కఱసున్న లేదు. పరుషము పరమైన ద్రుతమున కఱసున్న కలదు సరళస్థిరములు పరమైన ద్రుతమునకు లోపము కలదు పరుష సరళములు పరమైనపుడు ద్రుతము నిండు సున్న అగును స్థిరములు పరమైనపుడు కాదు స్వల్పము మాత్రము

పరుషసరళస్థిరములు పరమైనపుడు డుండును ఇది దుత్వముయొక్క మార్పు పరుషములు మాత్రము సరళము లగుట కలదు సరళ స్థిరముల కేమార్పు లేదు

దుత్వమున కచ్చుపరమైన నేమార్పులేదు దుత్వమును అచ్చును కల్పివ్రాయుటకు.

నాతోడ +	డుండెను	ఇట్లు చేతికి వచ్చినట్లు వ్రాయరాదు
నాతోడఁ	డుండెను	
నాతోడను	డుండెను	
నాతోడ	న్నుండెను	
నాతోడనుఁ	డుండెను	
నాతోడం	డుండెను	
నాతోడ	డుండెను	
నాతో	డుండెను	

అభ్యాసము :

1 దుత్వమున కచ్చుపరమైన నెట్లు వ్రాయవలయును ? ఉదాహరణము వ్రాయుఁడు

2 పరుషములు పరమైన దుత్వ మెన్నివిధముల మాఱును ? ఉదాహరణములు వ్రాయుఁడు

3 సరళముల రెండురకము లేవి ? ఉదాహరణ సహితముగా వ్రాయుఁడు

4 స్వత్వము - సంశ్లేషము అనఁగా నేమి ? ఉదాహరణములు వ్రాయుఁడు.

5 సకారణముగా సవరింపుఁడు —1 మీరు అర్థమగుటకు ఇట్లు విడివిడిగా వ్రాయుము ఉంటిని 2. పోదిఁ చెప్పుచుఁ ఉండెను అని తలంపకుఁడు. 3 చెప్పఁగా చెప్పఁగా విన మీ తలకు ఎక్కనేమో అని నా కోరిక 4 మీకుఁ నేర్పుకోవలెను అని శ్రద్ధ ఉన్న ఇది ఒక కష్టమా.

ఏడవ పాఠము

కృదంతములు

ధాతువులమీఁదఁ గొన్ని ప్రత్యయములు చేరఁగా ధాతుజ విశేష్యము లగును అట్టి ప్రత్యయములకు కృత్తులు అని పేరు. కృత్తు లంతమందుగల పదములు కృదంతము లనఁబడును

1. చేయు మొదలగు ధాతువుల 'యు' వర్ణమునకు 'త' ఆదేశ మగును

ఆదేశ మనుటచే 'యు వర్ణమును బోఁగొట్టి ఆ స్థానమున 'త' ప్రవేశించును

చేయు + త : చేత=చేయుట – పని

కూయు – కూత	కుక్క-కూత వింటివా
కోయు – కోత	వరికోత ఎప్పుడు
గీయు – గీత	చిన్నగీత గీయుము
నేయు – నేత	నీకు నవారునేత తెలియునా
పూయు-పూత=పూయుట	గోడపూత సరిగాలేదు
పోయు – పోత	అబ్బా వాన కుండబోతయే
మూయు–మూత	మూత పెట్టుము
మేయు – మేత	ఆవుకు మేతవేయుము
మ్రోయు–మ్రోత	టపాకాయ మ్రోత వింటివా
వ్రాయు – వ్రాత	నీవ్రాతలో తప్పు లున్నవి

2 ఆడు మొదలగువాని తుదివర్ణమునకు 'ట ఆదేశ మగును.

ఆడు – ఆట	నీవు ఆటచూచితివా
ఊరు – ఊట	మీబావిలో ఊట ఉన్నదా

పాడు – పాట నీపాట సరిగాలేదు
తేరు – తేట మజ్జిగ తేట మంచిది.
పండు–పంట ఈచేనిపంట బాగుగా నున్నది.
మండు–మంట సీత మంటలో చొచ్చెను
వండు – వంట ఆమెకు వంటచేతగాదు

3 ఆవులించు మున్నగువాని తుదివర్ణమునకు 'త ఆదేశమగును
ఆవులించు–ఆవులింత నా కావులించె వచ్చినది
ఓకిలించు – ఒకిలింత ఆమెనుజూడ నోకిలింత వచ్చెను
కుళ్ళగించు–కుళ్ళగింత = మనసులో దు ఖించుట
కొక్కరించు - కొక్కరింత కోతికొక్కరింతను చూడుము
గిలిగించు-గిలిగింత=చక్కిలిగింత నాకుగొంతుదగ్గఆగిలిగింత

4 నడచు మున్నగువాని తుదివర్ణమునకు 'క ఆదేశ మగును
నడమ - నడక నీది కుంటినడక
మునుఁగు-మునక నేనుగంగానదిలో మునుక వేసితిని
తునుఁగు-తునుక=తుంపు . రొట్టెతునుక నేతిలో పడెను.
మొలచు-మొలక=మొక్క- గూలాబీమొలకను చూచితివా ?
పోవు - పోక = పోవుట . నీపోకకు కారణ మేమి ?

5 చూచు మున్నగువానికి 'పు ఆదేశ మగును.
చూచు–చూపు నీకు చూపులో మెల్ల యున్నది
కాచు–కాపు ఆపంటచేనికి కాపు లేదేమి ?
తలఁచు–తలఁపు నీతలఁపు నే నేమి యెఱుఁగుదు ?
తోఁచు–తోఁపు వాకు దోఁచిన తోఁపులనెల్లఁ జెప్పెదను
త్రోచు-త్రోపు=త్రోయుట నీత్రోపువలన వాఁడు క్రిందఁబడెను.
త్రేచు–త్రేపు=త్రేపు అని అర్థము పొట్టనిండ నన్నమునిన
త్రేపు వచ్చె

అభ్యాసము

1 కృదంతము లనఁగా నేమి ?

2 కృదంతములకు మఱొక పేరేమి ?

3 కూయు పండు నడచు చూచు వీనికి విశేష్యరూపము లెట్లుండును ?

4 I నాల్గవ తలో దోమ మేమి ? II నీతల పు చెప్పము III వంట నేర్చితివా ? IV ఒక పాటపాడుము ఇందలి ధాతుజ విశేష్యములను గుర్తించి, వాని ధాతువుల నెఱుంగుఁడు

5 ఱ-త ఈ ప్రత్యయములు చేరు ధాతువులఁ జెప్పుఁడు

6 గిలిగింత-తోపు-పూఁత-చేఁత వీని అర్థ మేమి ?

ఎనిమిదవ పాఠము

తద్ధితములు

1 విశేష్యములమీఁదగాని విశేషణములమీఁదఁగాని తద్ధిత ప్రత్యయములు చేరి యొకానొక అర్థమిచ్చుచు గుణవిశేష్యము లనంబడును.

2 'తనము అను ప్రత్యయము సాధారణముగా జేరి స్వభావ మువలనఁ గలిగినదానిని దెలియఁజేయును

విశేష్యములమీఁద – దొంగ – దొంగతనము
దొంగతనము దొంగ స్వభావమువలన కలిగిన ఒక పని
పేద - పేదతనము, ఒంటు - బంటుతనము, బీద-బీదతనము

ఇట్లు విశేష్యములమీఁద 'తనము చేరి గుణవిశేష్యములైనవి విశేషణములమీఁద - గొప్ప-గొప్పతనము, మంచి-మంచితనము, పెద్ద-పెద్దతనము, చిన్న-చిన్నతనము

గొప్ప - మంచి - పెద్ద - చిన్న అను విశేషణముల మీఁద జేరి గొప్పతనము-మంచితనము అను గుణవిశేష్యములైనవి

3 పేద - కన్నె - బీద మున్నగువానికి 'తికము' అను ప్రత్యయము చేరును (2 వ సూత్ర ప్రకారము 'తనము చేరుటయేగాక 'తికము కూడ చేరును)

పేదతికము-కన్నెతికము-బీదతికము-పేదతనము మొ

కుచేలుఁడు పేదతికము వలన కష్టపడెను.

4. కలిగినవాఁడు అను నర్థమిచ్చుచు పుంలింగమున 'కాఁడు' అను ప్రత్యయము కొన్నింటికి చేరును 'కలిగినది అను నర్థమిచ్చుచు స్త్రీ లింగమున 'కత్తె - కత్తియ అను ప్రత్యయములు చేరును

పుంలింగము —

చెలిమి - చెలిమికాఁడు = స్నేహముకలవాఁడని యర్థము విలు-విలుకాఁడు = విల్లుకలవాఁడు, నీటు-నీటుకాఁడు = పోకుకలవాఁడు సొగసు - సొగసుఁకాడు-పోకుఁగలవాఁడు, ఆట-ఆటకాఁడు

నిజమునకు 'కా అనునదే ప్రత్యయము దానిపై పుంలింగమును దెలుపు ప్రథమావిభక్తి ప్రత్యయ మగు 'డు' వచ్చి చేరఁగా 'కాఁడు అయినది

స్త్రీలింగము —

కత్తి కత్తియ రెండును స్త్రీ లింగమునకు వచ్చును చెలిమి కత్తె-చెలిమికత్తియ= స్నేహముకలది అని అర్థము, విలుకత్తె-విలు కత్తియ, నీటుకత్తె-నీటుకత్తియ, సొగసుకత్తె-సొగసుకత్తియ, ఆట కత్తె-ఆటకత్తియ ఇట్లు రెండు విధముల నగును

5 కాఁడు కత్తియ కత్తె వీని కకారము 'గ' కారముగ కొన్నిచోట్ల నగు ఇవి చేరుచో పూర్వమందు 'ము' ఉన్నచో నది లోపింపను

పుంలింగము —

బేరము-కాడు బేరగాడు ('ము లోపించెను 'కాడు 'గాడు' అయినది), అందము-కాడు అందగాడు, కొండెము-కాడు . కొండెగాడు=చాడి చెప్పువాడు, మోసము-కాడు మోసగాడు.

స్త్రీలింగము —

బేరము కత్తియ బేరగత్తియ లేక బేరగత్తె, అందగత్తియ - అందగత్తె, కొండెగత్తియ-కొండెగత్తె. మోసగత్తియ-మోసగత్తె

6 'ఎడు' ప్రత్యయముచేరి కొలఁతను దెలుపును అది చేరుచో పూర్వమందు 'లి ఉన్నయెడల నది లోపించును

జేన-ఎడు జేనెడు (చూడు 4 వ పాఠము 6 వ సూత్రము)

పీస + ఎడు=పీసెడు, గిద్ద + ఎడు = గిద్దెడు, మూర + ఎడు=మూరెడు, పుట్టి + ఎడు = పుట్టెడు, బెత్త + ఎడు = బెత్తెడు, బార + ఎడు=బారెడు

'లి' లోపము.—

పిడికిలి + ఎడు=పిడికెడు, గుప్పిలి + ఎడు = గుప్పెడు, దోసిలి + ఎడు=దోసెడు మొదలైనవి.

అభ్యాసము

1 గుణవిశేష్యము లెట్లేర్పడును ?

2 తనము చేర్చి కొని పదములను జెప్పుఁడు

3. తలగినవాఁడు అను నర్థమిచ్చుట కే ప్రత్యయము వేనికి చేయును ?

4 కత్తియ - కత్తె ఇవి ఏ లింగముల బోధించును? ఉదాహరణములు రెండు వ్రాయుఁడు.

5 కొలఁతను దెల్పు ప్రత్యయ మేది ?

6 ఓడికాడు బాకాడు దోసాడు ఈ రూపములఁ జేయుఁడు

7 I వేటకాఁడు గుఱ్ఱెఁడు వడ్లమ సంపాదించెను II తన సొగసు కత్తెతో జేనె డగుడ్డకి కలహించెను ఇం దేవి శబ్దితములు ? అవి యెట్లేర్పడును ?

రెండవ భాగము

సమాసములు

(ఈ భాగమున ఉన్న సమాసముల నెఱుఁగుట కుపాయము చెప్పెదను)

1 కొన్ని అక్షరములు చేరి పద మగును

'రా' అను అక్షరము 'ము' అను అక్షరము 'డు' అను అక్షరము చేరి 'రాముడు' అనుపదమైనది

2 పదమున కర్థము ఉండవలయును అర్థములేనిది పదముకాదు.

3 పదమునకు చివర ప్రత్యయ ముండును

విశేష్యములకు విశేషణములకు సర్వనామములకు -డు-ము-వు-లు" మొదలైన ప్రత్యయములు చేరును ధాతువులకును గొన్ని ప్రత్యయములు చేరును అవ్యయములమీఁద మాత్రము ప్రత్యయములు కనఁబడవు కనబడకున్నను అవ్యయములు గూడ పదములే

4. కొన్ని పదములు చేరి సమాస మగును సమాసమును సమాసపదము అనవచ్చును

కొన్ని పదము లనఁగా విశేష్య విశేషణ సర్వనామము లని గ్రహింపుడు.

5. అసమాపకక్రియలు సమాపకక్రియలు అవ్యయములు ఇవి సమాసపదములు కానేరవు

అనఁగా రెండవ్యయములు చేరిగాని అవ్యయము క్రియ చేరి గాని రెండు క్రియలు చేరిగాని, క్రియ మఱొకటి చేరిగాని సమాసములు కావు

7 సమాసపదము అనుటవలన చివరదానికి విభక్తి ఉండును. మొదటిదానికి విభక్తి లోపించునుగాన కనఁబడదు

తల్లిదండ్రులకు నమస్కరింపుము.

తల్లితండ్రులకు – ఇది సమాసపదము దీనిని విడఁదీసినచో తల్లికిని తండ్రికిని (నమస్కరింపుము) అనవలయును తల్లికిని అను దానిలో 'కిని అను నది విభక్తి అది లోపింపగా 'తల్లి' అని మిగులును. తల్లిదండ్రి ఇద్దఱు గాన బహువచన ప్రత్యయము 'లు' రాఁగా తల్లిదండ్రులు అయ్యెను దీనికి కుఱ్ఱ" చేరఁగా తల్లిదండ్రులకు అయ్యెను ఇది సమాసపదము.

తల్లికిని తండ్రికిని అనగా ఇద్దఱకును నమస్కరింపవలయును గాని ఒక్కరికేకాదు కనుక రెండుపదముల అర్థము ముఖ్యమే.

8. రెండుపదముల అర్థము ముఖ్యమైనచో అది ద్వంద్వ సమాసము

ద్వంద్వ మనఁగా జంట అని అర్థము
రామలక్ష్మణులు అడవి కేగిరి.

రాముడా లక్ష్మణుడా అడవి కేగినది ? ఇద్దఱును వెళ్ళిరి కనుక రెండుపదముల యర్థము ముఖ్యము. కనుక ఇది ద్వంద్వ సమాసము.

భీమార్జునులను చూచితిని.

భీమునిచూచితివా అర్జునుని చూచితివా? ఉభయులను కాన ద్వంద్వసమాసము

అప్పచెల్లెండ్రు – అన్నదమ్ములు – పాండవకౌరవులు మొదలైనవి ద్వంద్వసమాసములు.

9 ఈద్వంద్వసమాసము రెండవ పదముయొక్క మొదట క చ ట త ప' లున్నచో అవి 'గ జ డ ద వ లుగా కొన్ని పదములలో మాఱును

క — గ
చ — జ
ట — డ
త — ద
ప — వ అగును

కూర – కాయలు కూరగాయలు
కాలు – చేతులు . కాళ్ళుచేతులు
తల్లి – తండ్రులు తల్లిదండ్రులు
డొక్కు – పల్లెలు , డొక్కు వల్లెలు మొదలైనవి

కొన్ని పదములలోనే అనుటచే "అప్పచెల్లెండ్రు పాండవ కౌరవులు" మొదలైనవి కలవు

ద్రుతప్రకృతికముపై క చ ట త ప లు – గ జ డ ద బ లగును ఇక్కడ క చ ట త ప లు – గ జ డ ద వ లు అనవి భేదమును గనిపెట్టుఁడు.

10 మొదటిది విశేషణము రెండవది విశేష్యము అయినచో అది విశేషణ పూర్వపదకర్మధారయ సమాసము.

మంచిపుస్తకము

మంచి – మొదటిపదము, పుస్తకము – రెండవపదము.
మంచి – విశేషణము, పుస్తకము – విశేష్యము.

విశేష్యమునకు పూర్వమందు విశేషణ ముండెను గాన విశేషణ పూర్వపదకర్మధారయము అంటిమి

వేడిపాలు, పెద్దవాన చిన్నబాలిక మొదలైనవి కర్మధారయ సమాసములు

1 ధాతుజవిశేషణములు పూర్వమందున్న ధాతుజవిశేషణ పూర్వపదకర్మధారయసమాసము అగును ఇందులో 5 రకములు గలవు.

(a భూతార్థక విశేషణ పూర్వపద కర్మధారయము ఎగిరినపక్షి.

(b వర్తమానార్థక విశేషణపూర్వపద కర్మధారయము . ఎగురుచున్నపక్షి

(c) భవిష్యదర్థక విశేషణపూర్వపద కర్మధారయము ఎగురఁగలపక్షి

d) తద్ధర్మార్థక విశేషణ పూర్వపద కర్మధారయము ఎగురు పక్షి, ఎగిరెడిపక్షి, ఎగిరెడుపక్షి.

(e) వ్యతిరేకార్థక విశేషణ పూర్వపద కర్మధారయము — ఎగురని పక్షి

12. ఈ విశేషణములకు చివర "అట్టి" అనునదియు చేరి కర్మధారయ సమానె మగును

ఎగురుచున్నయట్టి పక్షి, ఎగురఁగలయట్టి పక్షి ఎగురునట్టి పక్షి, ఎగిరెడునట్టి పక్షి ఎగురనియట్టి పక్షి మొదలగునవి

13 అట్టి చేరునపుడు పూర్వమం దున్న అ కారము వికల్పముగా లోపించును

ఎగురుచున్న + అట్టి ఎగురుచున్నట్టి (అకారము లోపించెను)

ఎగురుచున్నయట్టి (అకారము లోపింపలేదు యకారాగమమైనది)
ఎగురఁగలట్టి ఎగురఁగలయట్టి మొదలైనవి

14 అచ్చుపరమగుచో తద్ధర్మార్థక విశేషణమునందలి ఉ కారము ప్రక్కన న కార మాగమం బగును

ఎగురు—ఎగిరెడు ఈ రెండురూపములే ఉకారాంతములు గాన వీనిని మాత్రము తీసికొన వలయును 'ఎగిరెడి' అనునది ఇకారాంతముగాన దానిం దీసికొనరాదు

ఎగురు + అట్టి ఎగురు + అట్టి=ఎగురునట్టి
చదువునట్టి వ్రాయునతఁడు వండునామె మొదలైనవి
చదువుయట్టి, వ్రాయుయతఁడు వండుఁడు ఇట్లు వ్రాయరాదు

ఎగురునట్టి చదువునతఁడు మున్నగువీనిని విడఁదీయుమన్నప్పుడు- ఎగురు - అట్టి చదువు - అతడు అని విడఁదీయరాదు ఎగురు+ అట్టి చదువు+అట్టి అనియే విడఁదీయు వలయును

ఎగురు, చదువు అని విడఁదీసి సమాపకక్రియ లని భ్రమపడకుఁడు ఇవి ఇక్కడ విశేషణములు సుమా

15 నల్ల మొదలగువానికి చివర ని చేరఁగా గుణవాచక విశేషణము లగును ఆ విశేషణము పూర్వమం దున్న గుణవాచక విశేషణపూర్వ పదకర్మధారయసమాస మగును

నల్ల – ని = నల్లని ఎఱ్ఱ – ని = ఎఱ్ఱని, తెల్లని–పచ్చని – తియ్యని – పుల్లని – వన్నని – తిన్నని – చిక్కని మొదలైనవి గుణవాచక విశేషణములు ఇవి పూర్వమం దున్న కర్మధారయ మగును

ఉదా తెల్లనిపాలు, తియ్యనిపండు, కమ్మని మజ్జిగ, ఎఱ్ఱని రంగు నల్లనిమబ్బు పచ్చనియాకు చిక్కని నేత మొదలైనవి

16 అర్థము చెప్పునప్పుడు మొదటిపదమునకు యొక్క అని వచ్చినచో అది షష్ఠీతత్పురుషసమాసము

మొదటిపదమున కున్న 'యొక్క' లోపింపఁజేయఁగా సమాస మగును 'యొక్క' షష్ఠిగాన అది షష్ఠీతత్పురుషసమాస మయ్యెను.

నాయిల్లు-నాయొక్క యిల్లు అని అర్థము

నాయొక్క ఇది మొదటిపదము. 'యొక్క' లోపించెను. 'నా యిల్లు' సమాసమయ్యెను

కుంతికొడుకు సత్యమునే పల్కెను.

కుంతియొక్క కొడుకు అని అరము. యొక్క లోపింపఁగా కుంతి కొడుకు అని అయ్యెను.

రామునిబంటు, నందునికుమారుఁడు నాకన్ను మొదలైనవి షష్ఠీతత్పురుష సమాసములు.

17 షష్ఠీతత్పురుషసమాసమున రెండవపదముయొక్క అర్థమే ముఖ్యము

నందునికొడుకు మా యింటికి వచ్చెను.

మాయింటికి వచ్చినది నందుఁడా? కొడుకా?

నందుఁడు గాడు, కొడుకు వచ్చినది కనుక రెండవపదమే ముఖ్యము

ముఖ్యము అనఁగా మనకు కావలసినది. అనఁగా మన మెవ్వరిం గూర్చి చెప్పెదమో వాఁడు ముఖ్యము.

ఉదా రాజభటుని చూచితిని.

నేను చూచినది రాజునా? భటునా? భటునే. రాజును చూడ లేదు కనుక రెండవపదమే ముఖ్యము.

నాకలము పోయినది, నీపుస్తకము చిరిగినది మొదలైనవి.

18 యొక్క లోపింపఁగా మిగిలినపదము ఉకారాంతమైనచో దానికి అచ్చుపరమైన=నడుమ నకార మాగమంబగును

ఉదా రాముయొక్క ఇల్లు=రాము ఇల్లు (యొక్క లోపించెను)

రాము-ఁ-ఇల్లు (రాము ఉకారాంతముగాన దీనికి అచ్చుపరమైనది గనుక రెండుపదములనడుమ నకారము వచ్చినది)

రామునిఇల్లు రామునియొక్క – ఇల్లు = రాముని ఇల్లు (యొక్క లోపించెను రాము ని ఇకారాంతము)

రామిని – య్ – ఇల్లు (ఇకారాంతముగాన నకారాగమము) లేమ. 4 పాదము 3 సూత్రము చొప్పున 'య్ ఆగమము = రామునియిల్లు

అభ్యాసము

1 ఏయేపదములు సమాసములు కావు

2 ద్వంద్వసమాసలక్షణ మేమి ?

3 విశేషణపూర్వ పదకర్మధారయ సమాసలక్షణ మేమి?

4 తల్లిదండ్రులు - ఎగురుపక్షి – గురువుగారి ఊరూపము లెట్లేర్పడును? ఇవి యే సమాసములు ?

5 షష్ఠీతత్పురుషసమాసమునకు రెండు ఉదాహరణములను వ్రాయుము

6 I మీయిల్లు మాయన్న చూచెను II మీయన్నదమ్ములు కలహించిరి III నీవు గురువుగారి మీఁదవా? IV కాలుసేతు లంటఁగట్టి రాజభటు లుగొంగము తీసికొని వెళ్ళిరి

ఇందరి సమాసము లేవి? వాని పేరు లెవ్వి?

పదియవ పాఠము

వివిధధాతువులు

1. ధాతువులు ఉకారాంతములు

కొట్టు–తిట్టు–అను-విను–కొను–వ్రాయు మొదలైనవి.

2 క్రియలు కర్తను చెప్పుచో ఆ క్రియలు కర్తృార్థకములు అనఁబడును.

రాముడు రావణుని కొట్టెను
కొట్టెను—ఎవఁడు కొట్టెను అనిన 'రాముఁడు అని జవాబు.
రాముఁడు 'కర్త' కాన కొట్టెను. ఇది కర్తృార్థకము

3 కర్తృార్థకమున కర్తప్రథమలో నుండును కర్మ ద్వితీయలో నుండును

పై వాక్యమున రాముఁడు — కర్త, రావణుని — కర్మ.

4 ఆ ధాతువులపై 'అఁబడు చేరిన కర్మార్థకధాతువు లగును.

ఉదా కొట్టు + అఁబడు = కొట్టఁబడు తిట్టఁబడు, వ్రాయఁబడు చదువఁబడు, వండఁబడు మొదలగునవి

5 కర్మార్థక క్రియగల వాక్యమున కర్మ ప్రథమా విభక్తిలోను కర్త తృతీయావిభక్తిలోను ఉండును

రావణుఁడు రామునిచేత కొట్టఁబడెను
కృష్ణునిచే పాఠము చదువఁబడెను.
అమ్మచేత అన్నము వండఁబడెను మొదలైనవి.
రావణుఁడు - కర్మ, రామునిచేత కర్త.

6. 'చేత-చే అను తృతీయాప్రత్యయములు కర్తను బోధించుటకు వాడఁబడును కర్తను బోధించుటకు 'తోడ - తో ప్రత్యయముల వాడరాదు.

7 ధాతువుపై 'ఇంచు' చేరిన ప్రేరణధాత్వర్థమును — ప్రేరణార్థకమనియు ననవచ్చును. ఉదా వండు + ఇంచు=వండించు
కొట్టించు - చేయించు - చదివించు - ఆడిగించు మొదలైనవి.

8 ఇతరులను పురికొల్పి పనిని చేయించుటయే ప్రేరణము అనఁగా ప్రేరేపణచేయుట

కొట్టుచున్నాఁడు - కొట్టించుచున్నాఁడు

కొట్టుచున్నాఁ డనగా తాను చేయుట

కొట్టించుచున్నాఁ డనగా ఇతరులకుఁ జెప్పి చేయించుట ఇదే ప్రేరణము

తాను మొదట చదివి పిదప బాలునిచే చదివించుచున్నాడు

9. ధాతువునకు 'కొను చేరిన ఆత్మనేపదధాతు వగును. కొను చేరనిచో అది పరస్మైపదధాతు వనఁబడును

వండు-కొను=వండుకొను, పాడుకొను వేడుకొను మొదలైనవి

10 ఫలము తనకు చెందుచో ఆత్మనేపదము పరులకు చెందుచో పరస్మైపదము అనఁబడును

రాముఁడు అన్నము వండుకొను చున్నాఁడు

ఈ అన్నము ఎవరి కొఱకు? తన కొఱకే, ఇతరుల కొఱకు కాదు కనుక ఇది ఆత్మనేపదము ఆత్మనే = తనకొఱకు, పరస్మై= పరునికొఱకు అని అర్థము

రాముఁ డన్నము వండుచున్నాఁడు

పరునికి పెట్టుటకు కాన నిది పరస్మైపదము

11 'కొను చేరునపుడు ధాతువు తుది 'ఉ కారము వికల్పముగా 'ఇ కార మగును

వండుకొను - వండికొను మొదలైనవి

12 ధాతువుయొక్క మూఁడక్షరములలో చివర హల్లుపై నున్న ఉకార మి కార మగుచో నడిమి హల్లుపై నున్న ఉకారము గూడ ఇకార మగును

చదువుకొను - చదివికొను మొదలైనవి.

13. 'కొను' చేరునపుడు ధాతువు చివరనున్న 'యు' తప్పక 'సి' అగును. ఉదా: వాయు - కొను = వాసికొను.

చేసికొను — మోసికొను — త్రోసికొను మొదలైనవి.

చేసుకొను — మోసుకొను అని వాడెదరు. అది తప్పు. అట్లు వ్రాయరాదు.

14. ప్రేరణధాతువుపై 'కొను' చేరిన ప్రేరణాత్మనేపద ధాతువగును.

వాయించు — ప్రేరణధాతువు: వాయించుకొను — ప్రేరణాత్మనేపదధాతువు.

వివిధ ధాతువుల పట్టిక.

ధాతువు	ప్రత్యయము	రూపము	ధాతునామము
1. కొట్టు	—	ఉ	కొట్టు కర్తృరూపము
2. కొట్టు	—	అబడు	కొట్టబడు కర్మార్థకము
3. కొట్టు	—	ఇంచు	కొట్టించు ప్రేరణార్థకము
4. కొట్టు	—	కొను	కొట్టుకొను ఆత్మనేపదము
5. కొట్టించు	—	కొను	కొట్టించుకొను. ప్రేరణాత్మనేపదము

(ఈ పాఠము సరిగా తెలియనిచో 11 వ పాఠము అనగా తెలియదు. కనుక చక్కగా చదువుడు).

15. ప్రార్థనార్థక ప్రత్యయములును, అకారాది ప్రత్యయములును పరమగునపుడు ప్రేరణధాతువుయొక్క ('ఇంచు' అను దాని) చకారము పకారముగాను అనలు ధాతువులోనే ఉన్న చకారము పకారముగాను మాఱును.

i 'ము–డు' ఇవి ప్రార్థనార్థకప్రత్యయములు

అకారాది ప్రత్యయములు:—

ii అఁగల — భవిష్యదర్థకము
(భవిష్యద్క్రి–య, భవిష్యద్విశేషణము)

iii అఁబడు — కర్మార్థక ధాతువు

iv అ — వ్యతిరేక క్రియ

v అకు — వ్యతిరేక ప్రార్థనార్థక క్రియ

vi అని — వ్యతిరేకార్థక విశేషణము

vii అమి — వ్యతిరేక భావార్థకము

viii అ–అఁగ — అన్నంతానమాపకము

ix అక — అకాంతానమాపకము

ఇందులోని చకారము పకారమగుట

i (ఏకవచనము) వండించు-ము-వండింపుము. } ప్రార్థనార్థ
(బహువచనము) వండించు-డు-వండింపుడు. } కము.

ii వండించు + అఁగల = వండింపగలఁడు, భవిష్యదర్థక క్రియ.
వండింపఁగల పక్షి = భవిష్యద్విశేషణము.

iii వండించు + అఁబడు = వండింపబడు. కర్మార్థకధాతువు.

iv వండించు + అ = వండింపఁడు, వండింపను మొదలైన అన్ని పురుషలఅన్ని వచనములనెఱుంగుడు. వ్యతిరేక క్రియ.

v వండించు + అకు = వండింపకుము, వండింపకుఁడు. వ్యతిరేక ప్రార్థనార్థక క్రియ:

vi వండించు + అని = వండింపనివాడు. వ్యతిరేకార్థక విశేషణము.

vii వండించు + అమి=వండింపమి. వ్యతిరేక భావార్థకము.

viii వడించు + అన్=వండింపన్-వండించగన్. అన్నంతా సమాపకము.

ix వండించు + అక = వండింపక. అకాంతాసమాపక క్రియ.

ఇట్లు ఇంచుచేరు ధాతువుల కొఱుగుఁడు.

ఇఁకశబ్దము పుట్టుకలోనే ఉన్న చకారము వకారమగుట, నిలుచు - పిలుచు.

పిలుచు ఇందలి 'చు' శబ్దమునందలిదే. పైఁగా వచ్చినది కాదు. దీని చకారముపై ప్రార్థనాదులు పరమగునపుడు 'వ' కార మగును.

i పిలుచు + ము = పిలువుము - పిలువుఁడు. ప్రార్థనార్థకము

ii పిలుచు + అఁగల = పిలువఁగలఁడు - పిలువఁగల పిల్ల. భవిష్యదర్థకము.

iii పిలుచు + అఁబడు=పిలువఁబడు. కర్మార్థక ధాతువు.

iv పిలుచు + అ = పిలువఁడు - పిలువరు - పిలువను మొదలైనవి. వ్యతిరేక క్రియ.

v పిలుచు + అకు = పిలువకుము - పిలువకుఁడు. వ్యతిరేక ప్రార్థనార్థకము.

vi పిలుచు + అని=పిలువనివాఁడు. వ్యతిరేకార్థక విశేషణము.

vii పిలుచు + అమి = పిలువమి. వ్యతిరేక భావార్థకము.

viii పిలుచు + అఁగన్ - అఁగఁగన్ = పిలువఁగన్ - పిలువఁగఁగన్ అన్నంతము.

ix పిలుచు + అక =పిలువక. అకాంతము.

నిలుచు-కొలుచు-గెలుచు-మలుచు మొదలైన విట్లే.

అభ్యాసము

1. ధాతువునకు ఇంచు చేరిన ఏ ధాతు వగును?
2. కర్మార్థక ధాతువును చేయు టెట్లు?
3. ఫలము తనకు చెందునట్లు ఒక ధాతువును చెప్పుము?
4. ప్రేరణ మన వేమి? ప్రేరణార్థ్మ నేపదధాతువు నెట్లు చేసెదవు?
5. చేయించు - చదువుకొను - తినఁబడు ఇవి యే ధాతువులు?
6. ఈ పాఠమున నెన్ని విధముల ధాతువులఁ జెప్పితిని? అవి యేవి?
7. 'కొను' చేరునపుడు యకారాంతధాతువుల కే మార్పు కలదు?
8. వ్రాయుకొనుచుంటిని - చదువుకొనును - వ్రాపికొనను - చూసు కొందువు. తప్పు లున్నచో సవరింపుడు?
9. 'ఇంచు'లోని చకారము పకారముగా నెపుఁడెపుఁడు మారునో చెప్పుఁడు?

పదునొకండవ పాఠము

వివిధ ధాతు రూపములు

1. అన్ని ధాతువులకు చివర 'ట' చేరిన భావార్థక మగును.

వండుట—వండఁబడుట—వండించుట — వండుకొనుట — వండించు కొనుట మొదలైనవి. 10 వ పారము భాగుగా రావలయును.

2. అన్ని ధాతువులకు చివర 'అమి' చేరిన వ్యతిరేకభావార్థక మగును.

వండు + అమి = వండమి. (కర్త్రర్థకము)
వండఁబడు + అమి = వండఁబడమి (కర్మార్థకము)
వండించు + అమి = వండింపమి (ప్రేరణము)
10 పా. 15 సూ. వ్రికారము పకారము.
వండుకొను + అమి = వండుకొనమి. (ఆత్మనేపదము)
వండించుకొను + అమి = వండించుకొనమి (ప్రే. ఆ.)

3 భావార్థక – వ్యతిరేక భావార్థకములు ధాతుజ విశేష్యము లనఁబడును. కనుక వీనికి విభక్తులు చేరును. అంచును ఏకవచన ప్రత్యయములే వాడుక.

చూచుటచే – వ్రాయుటవలన – వండుటకు మొదలైనవి.

చూడమిచే – వ్రాయమివలన – వండమిక్ మొదలైనవి.

4. అన్ని విధము లైన ధాతువులు i విశేష్యములుగాను ii విశేషణములుగాను iii అసమాపకములుగాను iv సమాపకములుగాను మాఅవచ్చును.

ధాతువులు విశేష్య విశేషణము లగు నంటిమి. అనగా ధాతుజ విశేష్యములు ధాతుజవిశేషణములు అని యెఱుంగుఁడు.

I. ధాతుజవిశేష్యములు:—

7వ పాఠమునందలియు భావార్థక, వ్యతిరేక భావార్థకములును ధాతుజవిశేష్యములు.

(చూడు 7 వ పాఠము. ఈ పాఠములో 1, 2 సూత్రములు)

II. ధాతుజవిశేషణములు:—

1. కర్తృార్థకమునకు

2 పాఠము II సూత్రముక్రింద ఉన్న ఉదాహరణములు చాలు.

2. కర్మార్థకము—కొట్టఁబడు

భూతార్థకవిశేషణము—కొట్టఁబడిన పఱి

వర్తమానార్థక విశేషణము—కొట్టఁబడుచున్న పఱి

భవిష్యదర్థక విశేషణము—కొట్టఁబడగల పఱి

తద్ధర్మార్థకవిశేషణము—కొట్టఁబడుపఱి; కొట్టఁబడెడుపఱి; కొట్టఁబడెడి పఱి

వ్యతిరేకార్థకవిశేషణము—కొట్టఁబడని పటి

3. ప్రేరణార్థకము. ధాతుజ విశేషణములు.

భూతము—వండింపఁబడిన

వర్తమానము—వండింపఁబడుచున్న

భవిష్యత్తు—వండింపఁబడగల

తద్ధర్మము—వండింపఁబడు
వండింపఁబడెడు
వండింపఁబడెడి

వ్యతిరేకము—వండింపఁబడని

(10. పా. 15 సూ. ప్రకారము పకారము వచ్చినది)

4. ఆత్మనేపదము, వండుకొను - వండికొను.

(10. పా. 11 సూ. 'ఇ' వచ్చెను.)

ధాతుజ విశేషణములు.

భూతము — వండుకొనిన-వండుకొన్న-వండికొనిన-వండికొన్న

వర్తమానము—వండుకొనుచున్న - వండికొనుచున్న

భవిష్యత్తు—వండుకొనఁగల-వండికొనఁగల

తద్ధర్మము { వండుకొను - వండుకొనెడు - వండుకొనెడి—
వండికొను - వండికొనెడు - వండికొనెడి

వ్యతిరేకము—వండుకొనని - వండికొనని.

5. ప్రేరణాత్మనేపదము—వండించుకొను - వండించికొను

ధాతుజ విశేషణములు.

భూతము { వండించుకొనిన - వండించుకొన్న
వండించికొనిన - వండించికొన్న

వర్తమానము	వండించుకొనుచున్న వండించికొనుచున్న
భవిష్యత్తు	వండించుకొనఁగల వండించికొనఁగల
తద్ధర్మము	వండించుకొను - వండించుకొనెడు - వండించుకొనెడి వండించికొను-వండించికొనెడు-వండించికొనెడి.

వ్యతిరేకము—వండించుకొనని - వండించికొనని.

6. కొనిన-కొన్న; అనిన - అన్న; కనిన-కన్న; తినిన - తిన్న; వినిన-విన్న; చనిన-చన్న ఇట్లు రెండువిధముల భూతార్థకవిశేషణమునను ఇనన్నంతా నమూపకమునను వీని కీరూపము లుండును.

భూతవిశేషణము:—

కొనినవాఁడు - కొన్నవాఁడు.

తినిన బాలుఁడు - తిన్న బాలుఁడు మొదలైనవి.

ఇనన్నంతానమూపకము

నీవు మందు తినిన బలమువచ్చును.

నీవు మందుతిన్న బలము వచ్చును. మొదలైనవి.

III అనమూపకములు.

1. కర్త్రర్థకము—చెప్ప

i ఇగంతము — చెప్పి

ii అకాంతము — చెప్పక

iii చున్నంతము — చెప్పుచుఁ

iv దున్నంతము — చెప్పుచుఁ

v అన్నంతము — చెప్పక

vi ఇనన్నంతము — చెప్పినక

2. కర్మార్థకము — చెప్పఁబడు

i ఇగంతము — చెప్పఁబడి

ii అకాంతము — చెప్పఁబడక

iii చున్నంతము — చెప్పబడుచుక

iv దున్నంతము — చెప్పఁబడుదుక

v అన్నంతము — చెప్పఁబడక

vi ఇనన్నంతము — చెప్పఁబడినక

3. ప్రేరణార్థకము — చెప్పించు

i ఇగంతము — చెప్పించి

ii అకాంతము — చెప్పింపక

iii చున్నంతము — చెప్పించుచుక

iv దున్నంతము — చెప్పించుదుక

v అన్నంతము — చెప్పింపక (పకారము 10 పా. 15 సూ. (పకారము)

vi ఇనన్నంతము — చెప్పించినక

4. ఆత్మనేపదము - చెప్పుకొను - చెప్పికొను

i ఇగంతము - చెప్పుకొని - చెప్పికొని

ii అకాంతము - చెప్పుకొనక - చెప్పికొనక

iii చున్నంతము - చెప్పుకొనుచుక - చెప్పికొనుచుక

iv దున్నంతము - చెప్పుకొనుదుక - చెప్పికొనుదుక

v అన్నంతము - చెప్పుకొనక - చెప్పికొనక

vi ఇనన్నంతము } చెప్పుకొనినగ - చెప్పికొనినగ
చెప్పుకొన్నగ - చెప్పికొన్నగ

5. ప్రేరణాత్మనే పదము - చెప్పించుకొను - చెప్పించికొను.

i ఇగంతము - చెప్పించుకొని - చెప్పించికొని

ii అకాంతము - చెప్పించుకొనక - చెప్పించికొనక

iii చున్నంతము - చెప్పించుకొనుచుగ - చెప్పించికొనుచుగ

iv డున్నంతము - చెప్పించుకొనుడుగ - చెప్పించికొనుడుగ

v అన్నంతము - చెప్పించుకొనగ - చెప్పించికొనగ

vi ఇనన్నంతము } చెప్పించుకొనినగ { చెప్పించికొనినగ
చెప్పించుకొన్నగ { చెప్పించికొన్నగ

6. ఒక వాక్యములో అసమాపక క్రియ లున్నను సమాపక క్రియ లేనిది వాక్యము ముగియదు.

అసమాపక క్రియయు క్రియయేగాన క్రియ చేయుటకు ఒక కర్త ఉండవలయును. కనుక సమాపకములకును, అసమాపకములకును కర్తృపద ముండవలయును, అట్లయిన ఒక వాక్యములో నున్న అసమాపకక్రియ కొక కర్త పదమును - సమాపక క్రియకు మఱొక కర్తృపదమును ఇట్లొకవాక్యమున రెండు కర్తలు ఉండునా అని సందేహము రాఁగా చెప్పుచున్నాను.

7. ఇగంత — అకాంత — చున్నంతము లున్న వాక్యమున ఒకే కర్తృపదముండును.

అనఁగా ఇగంతము, అకాంతము ఒకటిగాని, రెండుగాని, మూఁడు గాని ఉన్న వాక్యమున సమాపకక్రియయును ఉండవలయును. అప్పుడు ఈ అసమాపకములకు ఒకకర్త - సమాపకమునకు వేఱొక కర్త ఇట్లు రెండుపదము లుండక ఈ అసమాపకముల కున్న కర్తయే సమాపకమునకును ఉండును.

వాఁడు నన్నుచూచి నవ్వెను.

చూచి అను ఇగంతాసమాపకక్రియకు కర్త 'వాడు' నవ్వెను అను సమాపక క్రియకును కర్త 'వాఁడు' అను పదమే.

రాముఁడు చదువక బడికి వచ్చెను. చదువక అను అకాంతా సమాపకమునకును 'వచ్చెను' అను సమాపకమునకును 'రాముఁడు' అను పదమే కర్త.

బాలిక వ్రాయుచు చదువఁగలదు.

బాలిక చదువుచు నన్ను చూచెను.

చదువుచు-చూచెను అని రెండు క్రియలకు 'బాలిక' అను నదే కర్త.

8. సమాపకములుగాని, అసమాపకములుగాని, సకర్మకములై నచో రెంటికి రెండుకర్మపదము లుండవచ్చును. అకర్మకమునకు కర్మపద ముండ దని చెప్పనక్క-అలేదు.

బాలిక పారమును చదువుచు నన్ను చూచెను.

చదువుచు అను అసమాపకక్రియకు 'పారము' అనునదికర్మ.

చూచెను అను సమాపకమునకు 'నన్ను' అను నది కర్మ.

బాలిక పాఠమును చదువుచు నవ్వెను. 'నవ్వెను' అను క్రియ అకర్మకముగాన దానికి కర్మలేదు. బాలిక లేచి పాఠమును చది వెను. లేచి అను అసమాపకము అకర్మకముగాన దీనికి ఇచట కర్మపదము లేదు.

9. అసమాపకములతో వాక్యమును పెద్దది చేయవచ్చును.

బాలిక అన్నముతిని బడికివచ్చి పాఠము నొప్పగించి వ్రాసి కొనుచు కూర్చుండెను.

బాలిక అన్నముతిని బండియొక్కఁక నడిచి బడికివచ్చి గురువునకు నమస్కరించి పాఠము నొప్పగించి మఱల పాఠమును జెప్పించుకొనుచు భక్తితో సంచరించుచుండెను.

ఈ వాక్యములో నెన్నియో అసమాపకము లున్నను .7 వ సూత్రము ప్రకారము కర్త ఒక్కఁడే.

10. డున్నంత – అన్నంత – ఇనన్నంతము లున్న వాక్యమునను సమాపక్రియ యుండును. అప్పుడు ఈ అసమాపకముల కొక కర్త, సమాపకమునకు మఱొక కర్త ఇట్లావాక్యమున రెండు కర్తృపదము లుండవలెను.

రాముఁ డనుడు సీత యిట్లనెను.
నీవు వ్రాయఁగా నేను చూచితిని.
నీవు చదివిన నీ తండ్రి సంతసించును.

iv సమాపకములు

(ధాతువు మీఁ దెఱుంగుదురు. క్రియచివరఁ గల అక్షరము పురుషబోధక ప్రత్యయము. ఇఁక నడుమ మిగిలినవి అర్థకము లేక కాలముయొక్క ప్రత్యయము.)

I కర్త్రర్థకమున కిదివఱకే మీకు రూపములు తెలియును.

2. కర్మార్థకము - వ్రాయఁబడు

i భూతకాలము

	ఏ	బ
ప్రథమ. పుం	స్త్రీ. వ్రాయఁబడెను	– వ్రాయఁబడిరి
	న. వ్రాయఁబడెను	– వ్రాయఁబడెను
మధ్యమ పురుష	వ్రాయఁబడితివి	– వ్రాయఁబడితిరి
ఉత్తమ పురుష	వ్రాయఁబడితిని	– వ్రాయఁబడితిమి

ii వర్తమానకాలము (కర్మార్థక)

	ఏ	బ
ప్ర. పుం.	వ్రాయఁబడుచున్నాఁడు	– వ్రాయఁబడుచున్నారు
స్త్రీ.	వ్రాయఁబడుచున్నది	– వ్రాయఁబడుచున్నారు
న.	వ్రాయఁబడుచున్నది	– వ్రాయఁబడుచున్నవి

	ఏ	బ
మ.	వ్రాయఁబడుచున్నావు	- వ్రాయఁబడుచున్నారు
ఉ.	వ్రాయఁబడుచున్నాను	- వ్రాయఁబడుచున్నాము

iii భవిష్యత్కాలము (కర్మార్థక)

	ఏ	బ
ప్ర.	పుం. వ్రాయఁబడఁగలఁడు	వ్రాయఁబడఁగలరు
	స్త్రీ. వ్రాయఁబడఁగలదు	- వ్రాయఁబడఁగలరు
	న. వ్రాయఁబడఁగలదు	- వ్రాయఁబడఁగలవు
మధ్యమ	పు. వ్రాయఁబడఁగలవు	- వ్రాయఁబడఁగలరు
ఉత్తమ.	వ్రాయఁబడఁగలను	- వ్రాయఁబడఁగలము

iv తద్ధర్మకాలము (కర్మార్థక)

	ఏ	బ
ప్ర. పుం. స్త్రీ.	వ్రాయఁబడును	– వ్రాయఁబడుదురు
	న. వ్రాయఁబడును	– వ్రాయఁబడును
మ.	వ్రాయఁబడుదువు	– వ్రాయఁబడుదురు
ఉ.	వ్రాయఁబడుదును	– వ్రాయఁబడుదుము

v తద్ధర్మసామాన్యాంతరములు (కర్మార్థక)

		ఏ	బ
ప్ర.	పుం స్త్రీ	వ్రాయఁబడెడుఁ / వ్రాయఁబడెడిఁ	వ్రాయఁబడెదరు
ప్ర.	న.	వ్రాయఁబడెడుఁ / వ్రాయఁబడెడిఁ	వ్రాయఁబడెడుఁ / వ్రాయఁబడెడిఁ
మ.		వ్రాయఁబడెదవు	వ్రాయఁబడెదరు
ఉ.		వ్రాయఁబడెదను	వ్రాయఁబడెదము మొ.

vi వ్యతిరేకార్థకము (కర్మార్థక)

		ఏ	బ
ప్ర.	పుం.	వ్రాయఁబడఁడు	వ్రాయఁబడరు
	స్త్రీ.	వ్రాయఁబడదు	వ్రాయఁబడరు
	న.	వ్రాయఁబడదు	వ్రాయఁబడవు
మ.		వ్రాయఁబడవు	వ్రాయఁబడరు
ఉ.		వ్రాయబడను	వ్రాయఁబడము

vii ప్రార్థనాద్యర్థకము

మ.		వ్రాయఁబడుము	వ్రాయఁబడుఁడు.

11. ప్రథమోత్తమ పురుషములు ప్రార్థనార్థకమునకు లేవు

viii వ్యతిరేక ప్రార్థనాద్యర్థకము

మ.	వ్రాయఁబడకుము	వ్రాయఁబడకుఁడు

ix ఉభయ కర్తృక ప్రార్థనాద్యర్థకము.

(నీవును, నేనును, మనము) వ్రాయఁబడుదము.

12. ఉభయ మనఁగా - నీవు నేను ఇద్దఱు అని యర్థము. కనుక తక్కిన రూపము లెవ్వియు దీనికి లేవు. దీనికి కర్తృ పదము మనము.

x ఆశీరాద్యర్థకము.

13. తద్ధర్మకాలమును దెల్పు రూపములపై 'కాక – కాత – కావుత' అని చేర్చిన ఆశీరాద్యర్థకము వచ్చును.

	ఏ	బ
	వ్రాయఁబడునుగాక	- వ్రాయఁబడుదురుగాక
	వ్రాయఁబడునుగాక	- వ్రాయఁబడుదురుగాక
	వ్రాయఁబడుదువుగాక	- వ్రాయఁబడుదురుగాక
	వ్రాయఁబడుదునుగాత	- వ్రాయఁబడుదుముగాత మొ.

అన్ని క్రియల కిట్లే యెఱుంగుఁడు.

3. ప్రేరణార్థకము. వ్రాయించు

I భూతకాలము.

		ఏ	బ
ప్ర.	పుం. స్త్రీ.	వ్రాయించెను	- వ్రాయించిరి
	న.	వ్రాయించెను	- వ్రాయించెను
మ.		వ్రాయించితివి	- వ్రాయించితిరి
ఉ.		వ్రాయించితిని	- వ్రాయించితిమి

ii వర్తమాన కాలము (ప్రేరణ)

		ఏ	బ
ప్ర.	పుం.	వ్రాయించుచున్నాఁడు	వ్రాయించుచున్నారు
	స్త్రీ.	వ్రాయించుచున్నది	వ్రాయించుచున్నారు
	న.	వ్రాయించుచున్నది	వ్రాయించుచున్నవి
మ.		వ్రాయించుచున్నావు	వ్రాయించుచున్నారు
ఉ.		వ్రాయించుచున్నాను	వ్రాయించుచున్నాము

iii భవిష్యత్కాలము (ప్రేరణ)

	ఏ	బ
ప్ర.	పుం. వాయింపఁగలఁడు	వాయింపఁగలరు
	స్త్రీ. వాయింపఁగలదు	వాయింపఁగలరు
	న. వాయింపఁగలదు	వాయింపఁగలవు
మ.	వాయింపఁగలవు	వాయింపఁగలరు
ఉ.	వాయింపఁగలను	వాయింపఁగలము

iv తద్ధర్మ కాలము (ప్రేరణ)

	ఏ	బ
ప్ర.	పుం. స్త్రీ. వాయించును	వాయింతురు
	న. వాయించును	వాయించును
మ.	వాయింతువు	వాయింతురు
ఉ.	వాయింతును	వాయింతుము

14. తద్ధర్మకాలమున పుం స్త్రీ లింగ బహువచనమందును, మధ్యమోత్తమ 'పురుషములందును ధాతువునకు 'దు' చేరును. పిదప పురుష ప్రత్యయములు చేరును

వాయించు + ద-

15. ధాతువుయొక్క 'చు' వర్ణమునకు 'దు' పరమైనచో ఆ 'చు దు'ల రెంటి కాదేశముగా 'తు' తప్పక వచ్చును. ద పరమైనచో ఆ 'చు–ద'ల రెంటి కాదేశముగా 'త' తప్పకవచ్చును. ఉభయకర్తృక ప్రార్థనార్థకమున ధాతువునకు 'ద' పరమగును.

ప్రేరణ చ కారము:—వాయించు-దు-రు.

వాయింతురు ('చుదు' అను రెండు వర్ణములఁ గొట్టివేసి 'తు' వచ్చినది.

వ్రాయించు + దువ్వ = వ్రాయింతువు, వ్రాయింతును, వ్రాయింతుము మొ.

వ్రాయించుదురు ఇట్లు వ్రాయరాదు. తప్పక తకారము రావలెను గదా!

శబ్దములోని చకారము:—నిలుచు + దును = నిలుతును

పిలుతును, తలఁతును, గెలుతురు మొదలైనవి.

పిలుచుదును ఇట్లు వ్రాయరాదు. తప్పక తకారము రావలెను గదా!

ప్రేరణ చ కారమునకు శబ్దములోని చ కారమునకును ఇట్లు వచ్చును.

ఉభయకర్మక ప్రార్థనార్థకమునకు—

వ్రాయించు + ద-ము = వ్రాయింతము అని అగును.

16. దకారప్రత్యయమునకు పూర్వమందు 'చు' వర్ణమున్ననే 'తు' వచ్చునది. మఱి యింకొక యే యక్షర మున్నను రాదు. అట్లు వ్రాయరాదు. వ్రాయు + దురు

'దు' ప్రత్యయమునకు పూర్వమందు 'యు' ఉన్నది.

'చు' లేదు. కనుక 'వ్రాతురు' అని వ్రాయరాదు.

చేయుదురు అనవలయును. చేతురు అనరాదు.

v తద్ధర్మ రూపాంతరములు. (ప్రేరణ)

	ఏ	బ
ప్ర, పుం. స్త్రీ.	వ్రాయించెడును వ్రాయించెడిని	వ్రాయించెదరు
న.	వ్రాయించెడును	వ్రాయించెడును

వ్రాయించెడిని వ్రాయించెడిని
మ వ్రాయించెదవు వ్రాయించెదరు
ఉ. వ్రాయించెదను వ్రాయించెదము

vi వ్యతిరేకము (ప్రేరణ)

ఎ బ

ప్ర పుం. వ్రాయింపఁడు వ్రాయింపరు
(10 పా. 15 సూ. ప్రకారము ప కారము వచ్చెను.)
స్త్రీ వ్రాయింపదు వ్రాయింపరు
న. వ్రాయింపదు వ్రాయింపవు
మ. వ్రాయింపవు వ్రాయింపరు
ఉ. వ్రాయింపను వ్రాయింపము

vii ప్రార్థనాద్యర్థకము (ప్రేరణ)

ము. వ్రాయింపుము వ్రాయింపుఁడు

viii వ్యతిరేక ప్రార్థనాద్యర్థకము

మ. వ్రాయింపకుము వ్రాయింపకుఁడు

ix ఉభయకర్తృక ప్రార్థనాద్యర్థకము

వ్రాయించు + దము

వ్రాయించెదము (15 సూత్రము చూడుము)

4 ఆత్మనేపదము వ్రాసికొను.

1. భూతకాలము

ఏ బ

ప్ర పుం. స్త్రీ. వ్రాసికొనెను — వ్రాసికొనిరి
న. వ్రాసికొనెను — వ్రాసికొనెను.

మ. వాసికొంటివి – వాసికొంటిరి
ఉ. వాసికొంటిని – వాసికొంటిమి

17. భూతకాలమున మధ్యమోత్తమ పురుషములయందు ధాతువునకు ఇతి పరమగును. పిదప పురుష ప్రత్యయములు చేరును.

కొను + ఇతి + వి = కొనితి + వి

18. భూతకాల ప్రత్యయము చేరిన పిదప ధాతువు చివర నున్న తి అను రెండు వర్ణములకు ంటి ఆదేశ మగును.

కొ ని తి వి : కొ ం టి వి

19. కొను – అను – కను – విను – తిను – మను మొదలైన వాని కిట్లు మధ్య మోత్తమ పురుషములందు 'ంటి' ఆదేశ మగును అంటివి-కంటిరి-వింటిని-తింటిమి-మంటివి మొదలైనవి.

ii వర్తమాన కాలము (ఆత్మనే)

	ఏ	బ
ప్ర.	పుం. వాసికొనుచున్నాడు	వాసికొనుచున్నారు
	స్త్రీ. వాసికొనుచున్నది	వాసికొనుచున్నారు
	న. వాసికొనుచున్నది	వాసికొనుచున్నవి
మ.	వాసికొనుచున్నావు	వాసికొనుచున్నారు
ఉ.	వాసికొనుచున్నాను	వాసికొనుచున్నాము

iii భవిష్యత్కాలము (ఆత్మనే)

	ఏ	బ
ప్ర.	పుం. వాసికొనఁగలడు	వాసికొనఁగలరు
	స్త్రీ. వాసికొనఁగలదు	వాసికొనఁగలరు
	న. వాసికొనఁగలదు	వాసికొనఁగలవు

మ. వాసికొనఁగలవు — వాసికొనఁగలరు
ఉ. వాసికొనఁగలను — వాసికొనగలము

iv తద్ధర్మకాలము (ఆత్మనే)

ఏ బ

ప్ర. పుం. స్త్రీ. వాసికొనును - వాసికొందురఁ
న. వాసికొనును - వాసికొనును
మ. వాసికొందువు - వాసికొందురు
ఉ. వాసికొందును - వాసికొందుము

20. ద కారమునకు పూర్వమున నున్న 'ను' వర్ణము నిండు సున్నగా మాఱును. తద్ధర్మమున 'దు', ఉభయకర్తృక ప్రార్థన మున 'ద' చేరును గాన ద కారములనఁగా అవి అని తెలిసికొనుఁడు.

14. వ సూత్రప్రకారము 'దు' చేరును. 19 వ సూత్ర మున చెప్పిన ధాతువులయొక్క 'ను' బిందు వగును. కొను+దు వు=కొందువు, అందువు, కందురు, విందును, తిందుము మొ.

v తద్ధర్మ రూపాంతరములు (ఆత్మనే)

ఏ బ

ప్ర. పుం. స్త్రీ వాసికొనెడును, వాసికొనెడిని } వాసికొనెదరు.
న. వాసికొనెడును - వాసికొనెడును
వాసికొనెడిని - వాసికొనెడిని
మ. వాసికొనెదవు - వాసికొనెదరు
ఉ. వాసికొనెదను - వాసికొనెదము

vi వ్యతిరేకార్థకము (ఆత్మనే)

ప్ర. పుం. వాసికొనఁడు - వాసికొనరు

స్త్రీ. వ్రాసికొనదు - వ్రాసికొనరు

న. వ్రాసికొనదు - వ్రాసికొనవు

మ. వ్రాసికొనవు - వ్రాసికొనరు

ఉ. వ్రాసికొనను - వ్రాసికొనము

vii ప్రార్థనాద్యర్థకము (ఆత్మనే)

మ. వ్రాసికొనుము - వ్రాసికొనుఁడు

viii వ్యతిరేక ప్రార్థనాద్యర్థకము

మ. వ్రాసికొనకుము - వ్రాసికొనకుఁడు

ix ఉభయకర్తృక ప్రార్థనాద్యర్థకము

వ్రాసికొందము (20-వ సూత్రము చూడు)

5. ప్రేరణాత్మనే పదము - వ్రాయించుకొను

ఆత్మనే పదము - వ్రాసికొను కావున ఆత్మనేపదమున కిచ్చిన రూపాలలో 'వ్రాసి' అను తావున నెల్ల 'వ్రాయించు' అని యించిన ప్రేరణాత్మనే పదరూపములు వచ్చును.

వ్రాసికొనెను, వ్రాయించుకొనెను.

ఇట్లు ధాతువుచివర రెంటికి 'కొను' అని యుంటచే రూపముల మీ రెఱుఁగవచ్చునుగదా.

క్రొత్తగా చూచువాని కీ రూపములవలన గుండె పగులును గాని క్రమముగా చదివెడివాని కించు కంతయు భయముండదు.

అభ్యాసము

1. చకారము పకారము గా నెప్పుడు మాఱును ?

2. తకార మెప్పుడు డాడేశమగును ?

3. వ్రాయించు-ఇది యేధాతువు? దీనికి విశేషణము లన్నింటిని వ్రాయుము.

4. చేసికొను-ఇది యేధాతువు? దీనికి అసమాపక క్రియల వ్రాయుఁడు.

5 చదివించుకొను-ఇది యే ధాతువు ? దీనికి తద్ధర్మక రూపములు వ్రాయుఁడు

6 కర్మార్థక ధాతువు వ్రాసి దానికి భవిష్యత్కాల రూపములు వ్రాయుఁడు.

7 వ్రాయఁబడెను - చదువుదును - కొంటివి - విందను - చూతును ఇవి యే కాలములు ? ఏ పురుషములు ? ఏ వచనములు ?

పండ్రెండవ పాఠము

అకారాది ప్రత్యయములు

అకారాది ప్రత్యయములు ప్రార్థనార్థక ప్రత్యయములు పర మగునపుడు కొన్నిధాతువులే మాఱును. (వానిని వాని రూప ములను పరికింతము)

అకారాది ప్రత్యయములు అనఁగా అ అను అక్షరము మొదట గల ప్రత్యయములు.

1 అఁబడు (ధాతువున కిది చేరిన కర్మార్థకధాతు వగును ఇఁక ధాతువునకు రావలసినరూపము లన్నియు దీని కేర్పడును చూడు 11 పాఠము)

11 అఁగల—ధాతువున కిది చేరిన భవిష్య దర్థము స్ఫురించును. అనఁగా భవిష్యత్కాల క్రియయు భవిష్యద్విశేషణము దీనివలన నేర్పడును

111 అ—ధాతువున కిది చేరిన వ్యతిరేకము స్ఫురించును. అనఁగా వ్యతిరేక సమాపకక్రియ దీనివలన నేర్పడును

1v, అకు— ధాతువున కిది చేరిన వ్యతిరేక ప్రార్థనార్థము స్ఫురించును వత్యిరేక ప్రార్థనార్థక క్రియ దీనివలన నేర్పడును.

v అని—ధాతువున కిది చేరిన వ్యతిరేక విశేషణ మగును

vi అఁ-అఁగఁ-అఁగాఁ—ధాతువున కివి చేరిన అన్నంతా సమాపక క్రియ లగును

vii అక—ధాతువున కిది చేరిన అకాంతాసమాపక క్రియ అగును.

viii అమి—ధాతువున కిది చేరిన వ్యతిరేక భావార్థకమగును

ix ము-ఁడు—ధాతువునకు చేరిన ప్రార్థనార్థకమగును ము ఏకవచనమునకు, ఁడు బహువచనమునకు వచ్చును (10 వ 15 సూ. చూడు)

1 దీర్ఘములకు పరమైనపుడు అకారాది ప్రత్యయముల మొదటి అకారము లోపించును

రా + అఁగల — రా ఁగల = రాఁగల అయినది

రా - కా - తే - ఈ - పో వీనికి పరమైనపుడును అకారాది ప్రత్యయముల మొదటి అకారము లోపించును.

2 ప్రార్థనార్థకమున 'ము - ఁడు' లు పరమైనపుడు

రా అనునది రమ్ము-రండు ఈ అనునది ఇమ్ము-ఇండు

కా కమ్ము-కండు పో పొమ్ము-పొండు

తే తెమ్ము-తెండు అగును.

3. అకర్మకములకు కర్మార్థకము లేదు.

అకర్మకములనఁగా కర్మ లేనివి కర్మము లేనివానికి కర్మార్థకము లెట్లుండును? కర్మ మున్న వానికి అనఁగా సకర్మకములకు కర్మార్థక ముండును?

పోవు - వచ్చు - అగు - ఉండు - పెరుగు - బ్రిదుకు - చచ్చు మేల్కొను మొదలైనవి అకర్మకధాతువులు. ఉండబడును పెరుగబడును రాబడు అనరాదు

4 అకారాది ప్రార్థన ప్రత్యయములు పరమైన 'వచ్చు' ధాతువునకు 'రా' ఆదేశమగును వచ్చుధాతువు

1 కర్మార్థకము లేదు

11 భవిష్యత్క్రియ - రాగలడు రాగలరు రాగలను, రాగలము - రాగలవు మొదలైనవి

భవిష్యద్విశేషణము - రాగల కాలుడు

111 వ్యతిరేకక్రియ—రాడు రారు రావు రాను రాము మొదలైనవి

1V. వ్య ప్రార్థనార్థకము—రాకుము రాకుడు.

V వ్య. విశేషణము—రాని కాలుడు

V1 అన్వంతాసమాపకము—రా-రాగ.

V11 అకాంతాసమాపకము — రాక వాడు మా యింటికి రాక మీ యింటికి వచ్చెను

V111 వ్యతిరేక భావార్థకము - రామి.

1X ప్రార్థనార్థకము—రమ్ము-రండు.

2. అగు—ధాతువు

5 అకారాది ప్రార్థన, ప్రత్యయములు పరమైన 'అగు' ధాతువునకు 'కా' ఆదేశము

11. భవిష్యత్క్రియ

కాగలడు — కాగలరు, కాగలవు — కాగలరు, కాగలను — కాగలరు.

భవిష్యద్విశేషణము—కాగల-పని

111 వ్యతిరేకక్రియ కాడు-కారు-కావు-కాను-కాము.

1v వ్య పాఠ్ కాకుము-కాకుఁడు.

v వ్య విశేషణ కాని పని

v1 అన్నంత-అసమాపకము— కాక, కాఁగక నీవుపండితుడవు కాఁగా నేను సంతోషించెదను

v11 అకాంత — అసమాపకము — కాక నీవు పండితుడవు కాకపోవలదు

v111 వ్యం భావార్థకము-కామి

ప్రార్థనాద్యర్థకము—కమ్మ-కండు

3 చూచు — ధాతువు

6 అకారాది ప్రార్థన, ప్రత్యయములు పరమైన 'చూచు నకు 'చూడు ఆదేశ మగును

1 కర్మార్థకము - చూడఁబడు. కర్మార్థక ధాతు విధి దీనికి 11 వ పాఠమునందలి కర్మార్థక ధాతువునకు వచ్చిన రూపము లన్నియు నట్లే గ్రహింపుఁడు

చూడఁబడుచున్నాఁడు — చూడఁబడి - చూడఁబడఁడు మొ.

11 భవిష్యత్క్రియ-చూడఁగలఁడు - చూడఁగలరు

చూడఁగలవు - చూడఁగలరు

చూడఁగలను - చూడఁగలము

భవిష్యద్విశేషణము—చూడఁగల దేశము.

111 వ్యతిరేక క్రియ — చూడఁడు - చూడరు

చూడవు - చూడరు

చూడను - చూడము

IV వ్య ప్రా— చూచకుము - చూడకుండు

V. వ్య విశేషణము - చూడని దేశము

VI అన్నంత అసమాపకము - చూడక - చూడఁగాఁ

VII అకాంత అసమాపకము - చూడక

VIII వ్య భావార్థకము - చూడమి

IX ప్రార్థనాద్యర్థకము - చూడుము-చూడుఁడు

4 తెచ్చు

7 అకారాది ప్రార్థన ప్రత్యయములు పరమైన 'తెచ్చు' ధాతువునకు 'తే' ఆదేశమగును

I కర్మార్థకము - తేఁబడు - కర్మార్థ ధాతువు గాన 11 వ పారమునందలి కర్మార్థకలోపమున వంటివే దీనికిని

తేఁబడుచున్నాఁడు తేఁబడెను తేఁబడితివి తేఁబడి మొ

II. భవిష్యత్కి-య - తేఁగలఁడు - తేఁగలరు
తేఁగలవు - తేఁగలరు
తేగలను - తేఁగలము

భవిష్యద్విశేషణము - తేఁగల మనుష్యుఁడు

III. వ్యతిరేకక్రియ - తేఁడు తేరు తేవు తేరు, తేను తేము.

IV వ్య ప్రా - తేకుము - తేకుండు

V వ్య విశేషణ - తేని పుస్తకము తేని కారణమున శిక్షించితిని

VI. అన్నంతము - తేఁ (తెచ్చుటకు)

VII అకాంతము - తేక. పుస్తకము తేక వచ్చితివేల?

VIII వ్య. భా - తేమి = (తీసికొనిరాకపోవుట)

ix ప్రార్థన-తెమ్ము - తెండు

5 ఇచ్చు

8 అకారాది ప్రత్యయములు పరమగునపుడు 'ఇచ్చు' ధాతువునకు 'ఈ' గాని 'ఈయ' గాని 'ఇయ్య' గాని ఆదేశ మగును ప్రార్థనమున 'ఈ' మాత్రే మాదేశమగును

i. కర్మార్థకము-ఈఁబడు-ఈయఁబడు- ఇయ్యఁబడు ధాతువులు (రూపములకు 11 వ పారము నందలి కర్మార్థక రూపములఁ జూడుఁడు)

ii భవిష్యత్కాలీయ - ఈఁగలఁడు ఈఁగలరు ఈఁగలవు ఈఁగలను మొ.

ఈయఁగలఁడు ఈయఁగలరు ఈయఁగలను ఈయగలము మొ

ఇయ్యఁగలడు, ఇయ్యఁగలరు ఇయ్యఁగలను, ఇయ్యఁగలము మొ.

భవిష్యద్విశేషణము - ఈఁగలవాఁడు ఇయ్యగలవాఁడు మొ

iii వ్యతిరేక క్రియ-ఈడుఁ-ఈను-ఈయఁడు-ఇయ్యఁడు మొ

iv వ్య ప్రా ఈకును - ఇయ్యకుఁడు - ఈయకుఁడు మొ.

v వ్య విశేషణ - ఈని - ఇయ్యని-ఈయని కారణమున.

vi అన్నంతము - ఈఁ - ఈయఁ - ఇయ్యఁగా మొ.

vii అకాంతము - ఈక, ఈయక ఇయ్యక

viii వ్య భా ఈయమి - ఇయ్యమి - ఈమి

ix ప్రా - ఇమ్ము - ఇంపు. (చూడు 2 సూత్రము)

ఈయుఁడు, ఇయ్యము అనరాదు ఇయ్యుఁడు ననరాదు.

చాలమంది బాలురు 'ఇవ్వ' ఆదేశముతో వాసెదరు. ఇవ్వక మొదలయిన రూపములు తప్పులు

6 చచ్చు

9 అకారాది ప్రార్థన, ప్రత్యయములు పరమగునపుడు 'చచ్చు' నకు 'చావు' ఆదేశము

1 కర్మార్థకము లేదు. చచ్చు అకర్మకముగాన

11 భవిష్యదర్థకము చావఁగలఁడు - చావఁగలరు
చావఁగలవు - చావఁగలరు
చావఁగలను - చావఁగలము

భవిష్యద్విశేషణము - చావఁగల సాహసికుఁడు

111 వ్యతిరేకక్రియ , చావఁడు, చావరు చావవు చావము మొదలగునవి,

1V వ్య. పా) - చావకుము చావకుఁడ

V వ్య విశేషణము - చావని రావణుఁడు

V. ఆన్నంతము - చావ - చావఁగ.

V11. అకాంతము చావక

V111 వ్య భా—చావమి

1X. పా) — చావుము చావుఁడ.

7. పో వు

10. అకారాది ప్రార్థన, ప్రత్యయములు పర మగునపుడు పోవు ధాతువునకు 'పో' వికల్పముగా ఆదేశమగును

1 కర్మార్థకము లేదు. అకర్మకము గాన

11 భవిష్యతిక్రియ — పోవఁగలఁడు పోవఁగలరు పోవఁగలము మొ పోఁగలఁడు-పోఁగలము-పోఁగలరు - పోఁగలవు మొ

భవిష్యద్విశేషణము - పోవఁగల బాలుఁడు — పోఁగలబాలుఁడు

111. వ్యతిరేకక్రియ - పోవఁడు - పోవరు - పోవను - పోవము పోవవు మొ.

పోఁడు-పోరు-పోవు-పోను-పోము మొ

iv. వ్య పా. - పోవకుము-పోవకుఁడు. పోకుము-పోకుఁడు.

v వ్య. విశేషణ-పోవని-పోని మనుష్యుఁడు

vi అన్నంతము-పోవ-పోఁ-పోవఁగా-పోఁగా

vii ఆకాంతము-పోవక-పోక

vi i వ్య భా-పోవమి-పోమి

ix పా-పోవుము-పోఁవుడు-పొమ్ము-పొండు

11. మిగిలిన రూపములు ఆదేశముగా వచ్చు వానివలనఁ గాక అనలు ధాతువులవలననే యేర్పడును అగు-పోవు ల కట్లు గాదు. రూపములు వాసిదను

వచ్చుచున్నాఁడు-వచ్చెను-వచ్చి మొదలైనవి

చూచుచున్నాఁడు-చూచెను-చూతును-చూచి=మొ

తెచ్చుచున్నాఁడు-తెచ్చెను-తెత్తువు-తెత్తురు-తెచ్చి-మొ

ఇచ్చుచున్నారు-ఇచ్చిరి-ఇచ్చితివి-ఇచ్చెను-ఇత్తురు-ఇచ్చి మొ

చచ్చుచున్నారు-చచ్చుచున్నాఁడు — చచ్చుచున్నాను — చచ్చుచున్నాము.

చచ్చిరి-చచ్చెను-చత్తురు-చత్తువు-చచ్చి మొదలైనవి

12 11 వ పారము 15 వ సూత్రప్రకారము చుఁదు లకు 'తు'

ఆదేశమగును ఇచ్చు – తెచ్చు – వచ్చు – చచ్చు మున్నగు ధాతువులలో చకారములు రెండుండుటచే తకారములును రెండు వచ్చును అనఁగా 'త్తు' వచ్చునని భావము.

ఇచ్చు + దురు

ఇత్తురు – వత్తురు – చత్తురు – తెత్తురు మొ

అగు — ధాతువు

భూతకాలము	ఏ	బ
ప్ర	అయ్యెను	అయిరి
	ఆయెను	ఐరి
మ	అయితివి	అయితిరి
	ఐతివి	ఐతిరి
ఉ	అయితిని	అయితిమి
	ఐతిని	ఐతిమి

తద్ధర్మభూతాంతరములు

ప్ర	అయ్యెడును	అయ్యెదరు
	అయ్యెడును	ఆయెదరు
	అయ్యెడిని-ఆయెడిని	
మ	అయ్యెదవు-ఆయెదవు	అయ్యెదరు
		ఆయెదరు.
ఉ	అయ్యెదను-ఆయెదను	అయ్యెదము
		ఆయెదము

ఇగంతాసమాపకము—అయి-ఐ

ఇనన్నంతాసమాపకము—అయినఁ—ఐనఁ

పోవు

		ఏ	బ
భూతకాలము	ప్ర	పోయెను —	పోయిరి
	మ	పోయితివి —	పోయెదరు
	ఉ	పోయితిని —	పోయితిమి
తద్ధర్మరూపాంతరము-	ప్ర	పోయెడును. పోయెడిని -	పోయెదరు
	మ	పోయెదవు -	పోయెదరు
	ఉ	పోయెదను -	పోయెదము

ఇగంతము - పోయి, ఇనన్నంతము - పోయినన్

మిగిలిన రూపములు అసలు ధాతువువలననే యేర్పడును మార్పులేదు

13 ఇకార - ఎకారము లాదియందుగల ప్రత్యయములు పరములుకాఁగా 'అగు—పోవు ధాతువుల తుదివర్ణమునకు 'య' కార మాదేశమైనదని యెఱుఁగఁడు తక్కిన మార్పును గనుఁగొనుఁడు

ఉ అయి - అయ్యెను - మి.

పోయి - పోయెను - పోయితిరి మొ

అభ్యాసము

1 అకారాది ప్రత్యయము లెవ్వి?

2 ఈ ప్రత్యయము లేయే ధాతువులకు పరమైన ఏయే యాదేశములు వచ్చును

3 చూచు ధాతువున కన్ని రూపములు వాడియుండు?

4 ఏయే ధాతువున కెందువలన కర్మార్థక ముండదు?

5 చత్తురు-నిలుతురు-నిలిచిరి- చూపము -తెమ్ము - తెచ్చితివి - ఇయ్యకుము-రాడు-కొని-చూడుము-ఈ రూపము లే యే యర్థకములు? ఏ ధాతువులు?

6 ఇచ్చు ధాతువున కాజేళ మెప్పు చేగి వచ్చును?

7. సవరింపుడు ఇర్వము-చచ్చుదువు - కాపాడును- తెస్తిమి

పదుమూడవ పాఠము

అ ఆ సు న్న

1 అఆసున్నకు అర్ధబిందువు ఖండబిందువు, అర్ధాను స్వారము అని పేరులు కలవు.

2 అఆసున్నను 'ం' ఇట్లు వ్రాయవలయును

3 నిండుసున్నకు పూర్ణ బిందువు పూర్ణానుస్వారము అని పేర్లు.

4. నిండు సున్నను 'ం ఇట్లు వ్రాసెదరు

5 బిందువు అన్నప్పుడు అఆసున్నను నిండుసున్నను గూడ గ్రహింపవలె

6. స్వరము అనగా అచ్చు స్వరము ననుసరించి యుండును గనుక బిందువునకు అనుస్వారమన్న పేరు వచ్చినది అట్లుగా బిందువునకు పూర్వమం దచ్చుండునని భావము

ర ం గ

ర్ + అ + ం బిందువునకు పూర్వము 'అ' అను స్వర మున్నది.

రా ము డు

మకార ఉకారములు 'ము' గావున అఆసున్నకు పూర్వ మందు ఉ కారమున్నది

7 బిందువునకు పూర్వపరముల పొల్లుహల్లుండదు అఆ సున్నయు నిండు సున్నయు ఒకదాని తర్వాత నొకటి ఉండదు. 'రాముండు' ఇట్లు వ్రాయరాదు

8. బంతి మొదట బిందు వుండరాదు

పదమునకు మొదట బిందు వుండనే ఉండదు కనుక వాక్యము మొదట నుండదని చెప్పనక్కఅలేదు కాని పదము నడుమ బిందు వుండును గాన ఆ బిందువు బంతి మొదటికి వచ్చునట్లు వ్రాయరాదు స్వరము ననుసరించుకొని యుండుదానిని వేఱు చేయవచ్చునాఁ బంతిలో చివర బిందువు పట్టనిచో దానికి వెనుక నున్న అక్షరము గూడ బంతిచివర వ్రాయకుము

9 పదాదిని బిందు వుండదు పదము చివరను బిందు వుండదఁ.

'వనం ధవం సుఖం ఇచ్ఛేం చూచితిం అనరాదు.

చూచితిఁ వ్రాసిఁ పలుకుదుఁ - అని వ్రాయరాదు.

వనము - ధనము - సుఖము - ఇచ్ఛే - ఇచ్ఛేను - చూచితిఁ - చూచితిని ఇట్లు వ్రాయవలయును.

'ఁదు' ఇట్లు వ్రాసితిరిగదా మీరెట్లు పదాదిని వ్రాసితిరని ప్రశ్నించెదరేమో? జవా బిదిగో 'ఁదు' ఇది ప్రత్యయము గాని పదముగాదు ప్రత్యయాది నుండ దనలేదుగదా ప్రత్యయ మెప్పుడు నొకదాని కంతమునఁ జేరుచుండును గాన ఇడియు పదము నడమఁ బడిపోవును

రాముఁడు వచ్చుచున్నాఁడు మొ

10. బిందువునకు పరమై అనునాసికము లుండవు

బ ఛ ణ న మ ఇవి అనునాసికములు

ఆంమ, అంన — అంణము ఇట్లు వ్రాయరాదు.

అమ్మ అన్న అన్నము అని వ్రాయవలయును

బ ఈ ఱంటరిగానున్న పదము లుండవు

11 బిందువునకు పరమై ద్విత్వాక్షర ముండదు

(1 పా 34 సూ ద్విత్వాక్షరమును దెల్పును)

చిన్నది అన్నము అమ్మ సొమ్ము ఇట్లు వ్రాయరాదు.

10 వ సూత్రపరిహారము బిందువును తొలగించుము

చిన్నది అన్నము అమ్మ సొమ్ము అని వ్రాయుము

నీవు లంక - అందము సింగు ఇట్లు వ్రాసిన పనుకో. బిందువును తొలగించిన - లక - అదము సిగ్గు అని అగును

వత్తును తొలగించిన - లంక అందము సింగు అని అగును. నే నేవిధముగా వర్ణము చేసికొనవలయును? కనుక బిందువునకు పరమందు ద్విత్వమును వ్రాయకుము

12. తెలుగు పదములలో బిందువునకు పరమై పరుషములు గాని సరళములు గాని ఉండును తదితరాక్షరము లుండవు.

మేక — వంక (క)
తెలుచు — అంచు (చ)
తోట — పంట (ట)
మేత — కొంత (త)
చేప — చెంప (ప)
తొలగు — వంగ (గ)
కోడి — కవుంజి పిట్ట (జ)
రాముడు — కొండ (డ)
మఱది — అందము (ద)
తాబేలు — వెంబడి (బ)

మిగిలిన హల్లులకుగాని అచ్చులకుగాని పూర్వమందు బిందువుండదు

13 బిందువు సిద్ధము సాధ్యము అని రెండు విధములు బిందువనఁగా ఖండబిందువు పూర్ణబిందువు గాన ఖండబిందువులో సిద్ధము సాధ్యము అని రెండు విధములు కలవు పూర్ణ బిందువులో సిద్ధము, సాధ్యము అని రెండు విధములు కలవు

సిద్ధఖండబిందువు — తొలఁగును

సాధ్య ఖండబిందువు — వానిఁగనెను.

సిద్ధపూర్ణ బిందువు — వంద

సాధ్య పూర్ణ బిందువు — వాని ంగనెను



14. సిద్ధ పూర్ణబిందువు గాని సిద్ధ ఖండబిందువు గాని శబ్దము పుట్టుకలోనే ఉండును నడుమ వచ్చినవి కావు

బిందె ఇందగి సున్న నడుమ వచ్చినది కాదు. కనుక ఇది సిద్ధ పూర్ణబిందువు.

తొలఁగును ఇందలి ఖండబిందువు శబ్దముతోడనే పుట్టు మచ్చ వలె వీర్పడియున్నది ఇది సిద్ధఖండబిందువు

ఈ సిద్ధఖండబిందువుల జోలి మన కిప్పుడు వలదు సాధ్య ఖండ బిందువులఁ బరికింతుము.

15. వ్యాకరణ సూత్రములవలన వచ్చునవి సాధ్యములు. పుట్టు మచ్చలవలె శబ్దము పుట్టుకతోఁ గాక దంతములవలె పడుమ వచ్చు నవి సాధ్యములు

అఱుసున్న ఱొ రొక్క డొక్కడ వ్రాయవలయునో చెప్పెదను

16 ప్రథమావిభక్తి ప్రత్యయము 'ఁడు' గల పుంలింగ పద ములలో 'డు' కు పూర్వము అఱుసున్న ఉండును 'ఁడు పుంలింగ ములకే చేరును గదా

రాముఁడు భీముఁడు, సోముఁడు

'డు' ఉన్ననే అఱుసున్నయు నుండును 'డు' లేనిచో అఱుసున్న ఉండదు అందుకొఱకే అఱుసున్నతో కలిపి 'ఁడు' అని వ్రాయుట.

రామునిఁ ఇది పుంలింగమైనను 'డు' లేకుగాన అఱుసున్న లేదు

అప్పుడు ఇప్పుడు ఎప్పుడు పుంలింగములు కావు. కాన ఇం దఱుసున్న లేదు ఇందలి 'డు' ప్రథమాప్రత్యయమును కాదు

17 వాఁడు, అతఁడు వీఁడు, ఇతఁడు ఈతఁడు ఎవఁడు, ఎవ్వాఁడు మున్నగు సర్వనామములు పుంలింగములు. 'డు' ప్రత్య యము చేరి ప్రథమావిభక్తులై ఉన్నవి కాన వీనికి అఱుసున్న ఉండును.

18 కొన్ని పదములకు 'కాఁడు' చేరిన పుంలింగము లగును వానిలో 'డు' కు పూర్వ మఱుసున్న ఉండును.

వేటకాఁడు, బేరఁగాడు, అందగాఁడు మొ. (8 వ పా 4వ సూ. చూడు) నిజమున కిందు తద్ధిత ప్రత్యయము 'కా' అమనదే దాని పై నున్న 'ఁడు' ప్రథమావిభక్తి ప్రత్యయమే.

19 ప్రథమపురుషైకవచన క్రియలలో పురుషప్రత్యయమగు 'డు' కు పూర్వము అఱుసున్న ఉండును.

వచ్చుచున్నాఁడు - రాఁగలఁడు చదువఁడు మొ.

'డు' కు పూర్వ మనుటచే వచ్చెను – వచ్చును ఇవి ప్రథమ పురుష ఏకవచన క్రియ లైనను 'డు' లేకు గాన ఇం దఱసున్న లేదు

చదివెడును వ్రాసెడును మొదలైన రూపములు ప్రథమ పురుషైక వచనములు. క్రియలు 'డు' ఉన్నవి కనుక ఇం దఱ సున్న పెట్టవచ్చునా? పెట్టరాదు పురుష ప్రత్యయ మగు 'డు కు పూర్వ మంటిమి. చదువు + ఎడు + ను = చదివెడును ఇందలి 'డు' 'ఎడు లోనిది 'ఎడు పురుష ప్రత్యయము కాదు కాన అఱసున్న 'డు కు వెనుక ఉండదు.

అడుగును-ఇందలి డు' ప్రత్యయము కాదు గాని అఱసున్న ఉండదు.

20 ప్రార్థనార్థక బహువచనమున డు ప్రత్యయమునకు పూర్వ మఱసున్న ఉండును

వండుఁడు- కొట్టుఁడు-వ్రాయుఁడు మొ

ప్రార్థన మనుటచే వ్యతిరేక ప్రార్థనార్థకమును గూడ గ్రహిం పుఁడు. వండకుఁడు-కొట్టకుఁడు-తిట్టకుఁడు మొ

రండు - లెండు - పొండు మున్నగునవియు ప్రార్థనార్థక బహు వచనములే ము కూడఁగలదు కనుక డు కు పూర్వ మఱసున్న ఉంచి రండు' ఈరీతిగా వ్రాయవచ్చునా? కూడదు నిండుసున్న ఉండఁగా అఱసున్న ఉండదు (చూడు 7 సూత్రము)

చూడుఁడు ఇక్కడ రెండు డు లున్నవి గదా ఏ డు' దగ్గఱ అఱసున్న పెట్టవలయును? ఁడు ప్రత్యయమునకు పూర్వ మంటిమి గాన చూడు ఇది ధాతువు మిగిలిన డు ప్రత్యయము అనఁగా

చూడుడు అనుదానిలో కడనున్న డు ప్రత్యయముగాన దానికి పూర్వ మఱసున్న ఉండును చూడుఁడు అని వాయవలయును

2. పరిమాణార్థకమైన 'ఎఁడు లో అఱసున్న కలదు కాన ఇది చేరిన రూపములలో 'డు కు పూర్వ మఱసున్న ఉండును.

గుప్పెఁడు బూరెఁడు మూరెఁడు మొ (8 పా. 7 సూ. చూడుఁడు)

తద్ధర్మరూపాంతరమునకు వచ్చు 'ఎడు లో అఱసున్న లేదు. వండెడును మొ

22. యకారాంత ధాతువులకు 'త ఆ దేశమైన విశేష్యము లగును ఆ తకారమునకు పూర్వ మఱసున్న ఉండును

చేయు-చేఁత, కూఁత కోఁత మొదలైనవి (7 వ పారము 1 వ సూత్రము చూడు)

23 కర్మార్థక ప్రత్యయమగు 'అఁబడు లో అఱసున్నకలదు. కనుక కర్మార్థక క్రియారూపము లన్నింటిలో అఱసున్న ఉండును

(కర్మార్థకమున బడు నకు వెనుక అఱసున్న నుంచుఁడు, చూడఁబడును తీయఁబడి వాయఁబడక మొ)

(చూడు 11 వ పారమున కర్మార్థక రూపములు)

24. భవిష్యదర్థకప్రత్యయ మగు 'అఁగల' లో అఱసున్న కలదు. కనుక భవిష్యదర్థక రూపములలో అఱసున్న ఉండును

('గల కు పూర్వ మఱసున్న ఉండును అని భావము)

కొట్టఁగలరు, వాయఁగలను, చేయఁగలము

కొట్టఁగలబాలుఁడు (చూడు 11 పా భవిష్యదర్థకము)

కొట్టఁబడ గలదు - ఇం దెచ్చట అఱసున్న ఉండును?

కొట్టఁబడ - (23 సూ. ప్రకారము 'బడు' నకు పూర్వ మఆసున్న.)

కొట్టఁబడఁగల - (24 సూ ప్రకారము 'గల' కు పూర్వ మఆసున్న)

కొట్టఁబడఁగలడు- (19 సూ ప్రకారము పురుషప్రత్యయ మగు 'డు' కు పూర్వ మఆసున్న)

25 పరుషము లు పరమైనపుడు స్నిగ్ధ మఆసున్నగా మాఱును అంతకు ముందే పరుషములు సరళము లగును

నాతోఁ పలికొను = నాతోఁబలికెను (చూడు 6 వ పారము వ 1 సూ)

పై 24 సూత్రము లొకయెత్తు ఇది యొకయెత్తు పిల్లల గొంతు పట్టుకొనునది యిదే. ఇఁక నెట్లో

26 అన్నంత అసమాపకరూపమున 'అఁగఁ' అనుదానితో అఆసున్న కలదు అఁగఁ అనునదే అఁగాఁ' అనియునగును

అన్నంతాసమాపకమున గఁ-గాఁ పూర్వమం దఆసున్నను వ్రాయుఁడు

కొట్టఁగఁ - కొట్టఁగాఁ - రాఁగా - పోఁగాఁమొ.

అన్నంతమునకు కొట్టఁ - కొట్టఁగఁ - కొట్టఁగాఁ అని మూఁడువిధముల రూపములు కలవని యెఱుఁగుఁడు. (ఇప్పటికి వీనిని బాగుగా నెఱిఁగి వ్రాయుట కభ్యసింపుఁడు.)

27 హ్రస్వముపై నున్న అఆసున్న వైకల్పికముగా నిందుసున్న అగును.

రాముఁడు-రాముండు, చూడఁగా - చూడంగా మొ

రాముఁడు - అఱసున్నకు పూర్వము ము అను హ్రస్వము కలదు కాన అఱసున్న నిండుసున్నగాఁ గూడ మాఱవచ్చును

రాముండు అగును, కనుక రాముఁడు - రాముండు అని రెండు విధముల వ్రాయవచ్చును

28. దీర్ఘముల మీఁదనున్న అఱసున్న నిండుసున్న కాదు. దీర్ఘముల మీఁద సాధ్య పూర్ణబిందు వుండదు

కాఁబట్టి - కాంబట్టి అని కాదు.
నాతోఁ చెప్పెను నాతోం జెప్పెను అనికాదు
వాఁడు - వాండు అని కాదు
వ్రాయుచున్నాఁడు - వ్రాయుచున్నాండు అనికాదు.
తినఁగాఁ జూచితి తినఁగాం జూచితిని అనరాదు

29 దీర్ఘము మీఁద సిద్ధ పూర్ణబిందు వుండును
కాంచును - కాండ్రచెట్టు మొదలైనవి.

అభ్యాసము

1 ఎటువంటి ఁడు ము చెనుక అఱసున్న ఉండును?
2 ఎటువంటి ఎడు లో అఱసున్న ఉండును ?
3 సిద్ధబిందువు సాధ్యబిందువు - వీని భేదమేమి?
4. అప్పుడు ఇప్పుడు - ఇం దఱసున్న యేల లేదు ?
5 సవరింపు —

1 అప్పుఁడు పిడుఁగు పఁడుచుండెను
11 వచ్చెఁడు వానికి మాఱెఁడు పాఁడుగు గడ్డ ముండెను
111 నాతోం బలికిన మాట లేవి? అంమ్మతోఁ చెప్పము
1v నిన్నుఁజూచితిఁనని అంన వింన నాతో నవెనుఁ

6 బిందువునకు పరమందు ఉండని వర్ణము లేవి ?

పదునాల్గవ పారము

భాషా భాగములు

మన ఆంధ్రభాషలో 5 రకముల పదములు కలవు

1, విశేష్యములు 2 విశేషణములు 3 సర్వనామములు. 4. క్రియలు 5. అవ్యయములు

వీనిలోను అంతశ్భేదములు కలవు. కొన్నింటిని జెప్పెదను

2 జాతివాచక విశేష్యములు.

బ్రాహ్మణజాతి పక్షిజాతి మున్నగు జాతులను దెల్పునవి

ఉదా –బ్రాహ్మణుడు చెట్టు, కొండ మనుష్యుడు జంతువు మొదలగునవి

3 సంజ్ఞావాచక విశేష్యములు ఒక్కొక్కదాని పేరు దెల్పును రాముడు తులసిచెట్టు మొదలైనవి

4 గుణవాచక విశ్యేషములు. ఒకానొక గుణము కలిగి యుండుటను దెల్పును. దొంగతనము మొదలైనవి 8 వ పారము నందలివి.

5 ధాతుజ విశేష్యములు ధాతువులనుండి యేర్పడును. చేత-వ్రాత-చేయుట-కోయుట మొదలైనవి.

7 వ పారము నందలి కృదంతములు ధాతుజ విశేష్యములే. విశేషణములలోను కొన్ని భేదములు వాసెదను

6. గుణవాచక విశేషణములు విశ్యేషములయొక్క గుణమును దెల్పును.

ఉదా –మంచి గాలి తెల్లని వస్త్రము మొదలైనవి (9 వ పా 15 వ సూ. చూడు.)

7 ధాతుజ విశేషణములు-ధాతువులవలన నేర్పడును. చూచు చున్న బాలుఁడు. మొ (చూ 11 పా. ధాతుజ విశేషణములు)

సర్వనామములలో కొన్ని భేదాలు.

8 పురుషబోధక సర్వనామములు ప్రథమమధ్యమోత్తమ పురుషముల దెల్పునవి

వాఁడు, అతఁడు, వీఁడు, ఇతఁడు, ఈతఁడు

ఆమె, ఆవె ఈమె, ఈవె, అది, వారు

అది అవి, ఇది ఇవి

నీవు మీరు నేను, మేము మనము మొదలైనవి

9 ప్రశ్నావాచక సర్వనామములు ప్రశ్నించుట కుపయోగించును

ఏ ఏది, ఏవి, ఏమి, ఎన్ని, ఎందఱు ఎవ్వఁడు ఎవరు, ఎవ్వతె మొ

ఏమూరు? ఎవరు వచ్చిరి? పాఠము లెన్ని?

10. సంఖ్యావాచక సర్వనామములు అంకెలను చెప్పునవి ఒకటి, రెండు, మూఁడు ఇద్దఱు ముగ్గురు మొదలైనవి అవ్యయములలోను రెండువిధములు కలవు

11. ప్రతిపదోక్తములు శబ్దము పుట్టుకలోనే అవ్యయములుగా నున్నవి అనఁగా పుట్టినవి పుట్టినట్లుండునవి

అంతఁ-అక్కటా-కాఁబట్టి మొదలైనవి. 2 పా 4 సూ 3 పా. 4 సూత్రమున నిచ్చిన వన్నియు ప్రతిపదోక్తములు.

12 లాక్షణికములు వ్యాకరణ సూత్రము వలన నేర్పడిన అసమాపకములు మొదలయినవి.

ఇవి మొదట కొక రీతిగా నుండి కొన్ని ప్రత్యయములు చేరఁగా నవ్యయము లగును

వచ్చు ధాతువు దీనికి 'ఇ చేరఁగా వచ్చి అవ్యయమైనది. అసమాపక క్రియలను అవ్యయము లనియు ననవచ్చును

(చూడు 11 వ పాఠమున అసమాపకములు)

క్రియలును సకర్మకములు అకర్మకములు అని రెండు విధములు

13 కర్మముతోఁ గూడినవి సకర్మకములు.

14 కర్మములేనివి అకర్మకములు.

సకర్మక ధాతువులు అకర్మక ధాతువులు ప్రేరణాది ధాతువులుగా మాఱుటయు విశేష్య విశేషణ అసమాపక సమాపకములుగా మాఱుటయు కలదు (10 11 12 పాఠములలో విస్తరించితిని)

15 అకర్మకమునకు కర్మార్థకము లేదు ఆత్మనే పదము లేదు అనఁగా అకర్మక ధాతువునకు 'అఁబడు' అను కర్మార్థక ప్రత్యయము చేరదు కొను అను ఆత్మనే పద ప్రత్యయము చేరదు తక్కినవి కలవు

బ్రతుకు కొను చున్నాఁడు	ఈ మొదలైన రూపములు లేవు
బ్రతుకఁ బడు చున్నాఁడు	

అభ్యాసము

1 మన భాషలో నెన్నిరకముల పదములు కలవు?

2 సర్వనామము లెన్నివిధములు? ఏవి? ఉదాహరణములు వ్రాయుము

3 గుణవాచక విశేషణము లేవి?

4 అకర్మక క్రియ అనఁగా నేమి? సకర్మక మన గా నేమి?

5 అకర్మక ధాతువున కే ప్రత్యయములు చేరవు?

6. పురుషబోధక సర్వనామములలో నపుంసకము లేవి?

7 విశేష్యము లెన్నిరకములు? రకమునకొక్క ఉదాహరణము కావలయును

పదునైదవ పారము

శబ్దలక్షణము

1 శబ్దలక్షణమును శబ్దాతిదేశము అనియు నందురు.

2 ఏశబ్ద మెట్టిదో ఈశబ్దలక్షణమువలనఁ దెలియును

3. వాక్యమునకు శబ్దలక్షణము చెప్పుదును.

కొన్ని పదములు చేరి వాక్యమగును గాన వాక్యమునందలి యొక్కొక్క పదమును తీసికొని శబ్దలక్షణము చెప్పవలయును

4 వాక్యమునకు పదవిభాగము ముందు చేయుఁడు. పదవిభాగమున పదముయొక్క నిజాకారము బయటబడును ఏది కళ్ళతో ఏది ద్రుతాంతమో తెలియవలెను

పదవిభాగమునకు కొన్ని సూచనలు

5 వాక్యములో ద్రుతము పరుషము మాటి యుండును గాన ముఖ్యముగా ద్రుతమును పరుషమును స్పష్టపఱుపవలయును

6 వ పారము 1 వ సూత్రప్రకారము బిందువు మొదలైన విధముల మాఱియున్న ద్రుతమును 'ఱ' ఈ రూపముతో ప్రదర్శింపవలయును. ఆ దేశసరళమును పరుషముగా ప్రదర్శింపవలయును

నేను వానితోఁ బలికితిఁగదా

నేను, వానితోఱ, పలికితిఱ కదా అని పదవిభాగము

అదివఱకున్న అఱనున్న పదవిభాగములో 'ఱ' ఇట్లున్నది ఆదేశసరళము 'బ' పదవిభాగమున 'ప' గాను, గ కారము క కారముగాను మాఱినది

6 సంధిలగుటకు పూర్వమున్నరూపము పదవిభాగమున నుండవలయును గాన పదసంధిని విడఁదీయవలయును.

ప్రత్యయమును మాత్ర మెచ్చటను విడదీయరాదు

4 వ పాతము ప్రకారము సంధియైనవానిని విభజింపవలయును

వాఁడుండెను (సంధి యైనది)

వాడు - ఉండెను. (సంధి రానప్పటి రూపములు పదవిభాగ మున నిట్లుండవలయును.)

రాముఁడు చూచెను

రాము డు చూచు ఎను అని యిట్లు ప్రత్యయములను పదవి భాగములో విడఁదీయరాదు

ఐదవపారము 2 3 4 సూత్రముల చొప్పున సంధికలిసిన వానిని విడదీసినప్పుడు దుత ముంచవలెను (జాగ్రత్త)

చూచుచుండెను - చూచుచు + ఉండెను

7 సమాసములోని పదములనుగూడ విడఁదీయరాదు సమాస మును సమాసపద మందురు గాన సమాస మంతయు ఒక్క-పదము క్రిందనే లెక్క.

'నేను రాజు నాజ్ఞచే వచ్చితిని' నేను రాజునాజ్ఞచేత అని పదవిభాగము. రాజు - ఆజ్ఞచేత అని పదవిభాగము చేయ రాదు

8 తెలుఁగు విశేషణములను ధాతుజ విశేషణములను విశే ష్యముతోడనే కల్పి పదవిభాగము చేయుఁడు. ఇప్పు డిట్లు నేర్చి కొనుము)

పెద్దకలము చూచిన బాలుడు.

పెద్ద చూచిన అనువానిని వానివాని విశేష్యములనుండి విభ జింపకుడు పెద్దకలము చూచినబాలుడు అనియే చెప్పుఁడు

9. ప్రత్యయాంతమైనదే పదము

విశేష్యములకును సర్వనామములకును సంస్కృత విశేషణ ములకును విభక్తి ప్రత్యయములు చేరియుండును అవి పదములని తెలిసికొనుడు

ధన్యుఁడగు రాముఁడు వానినిఁ జూచెను

ధన్యుఁడు అగు రాముఁడు వానినిఁ చూచెను.

10 సమాపక క్రియలకును అసమాపక క్రియలకును చివర వానివానికిఁ దగిన ప్రత్యయము లుండునుఁ గాన అవియు పదములే.

వాఁడు వచ్చి చూచిపోయెను.

వాఁడు వచ్చి, చూచి పోయెను

11 అవ్యయములును పదములే

అంతట మొదలైనవి

N B అసమాపకములు సమాపకములు అవ్యయములు వేని తోడను సమసింపవు గాన ఇవి యెల్లప్పుడు ప్రత్యేకముగా నుండును

విశేష్యాదులఁ దెలిసికొనుటకు కొన్ని కొండగుర్తులు

12. విశేష్య మొకదాని పేరై యుండును

13. విశేష్య మెట్టివంటిదో విశేషణము తెలుపుచుండును.

14 విశేష్యమునకు బదులుగా సర్వనామము వచ్చియుండును. ప్రథమపురుషమున విశేష్యమున కుండు లింగవచనములే సర్వ నామమునకు నుండును

విశేష్యపదమును జూచియుండక సర్వనామమును బట్టి ఫలానా విశేష్యమునకు ఇది బదులు వచ్చినదని గ్రహింప వీలుండదు అనఁగా అన్ని విశేష్యములకు పట్టునట్లుండును అట్టిది సర్వనామము

వాఁడు పాఠము చదువలేదు వాఁడనఁగా నెవఁడు? రాముఁడా? సోమునఁడా? చెప్పఁడు రామునకు సోమునకుఁ గూడ 'వాఁడు అనుదానిని వాడవచ్చును అట్టిది సర్వనామము

15 విశేష్యములకు సర్వనామములకు లింగవిభక్తివచనము లుండును

16. అవ్యయములకు మార్పులేదు అనఁగా లింగ విభక్తి వచనములు లేవు ఆయా ప్రత్యయములు చేరి అవ్యయము మాఱునని అభిప్రాయము

కనుక—ఇది యే లింగము? ఏ విభక్తి?

కనుకలు అని 'లు చేర్చ వీలున్నదా? వీలులేదు 'కనుకలు అనము ఇట్లు 'లు చేర్చి అవ్యయములను గుర్తుపట్టుఁడు

17 క్రియ ఒక పనిని తెల్పుచుండును

18. వాక్యమున కర్త కర్మ, క్రియ ఉండును

19 కర్త ప్రథమావిభక్తిలో, కర్మ ద్వితీయా విభక్తిలో నుండును కర్తృార్థకమున క్రియ ఉండును అట్టి వాక్యమును కర్తరి ప్రయోగ మందురు. (Active Voice)

నేను పుస్తకమును చదివితిని

20. ఒక్కొక్కప్పుడు 'చేత – చే అనునవియు కిర్తకుండును అప్పుడు క్రియ కర్మార్థకమున నుండవలయును అప్పుడు కర్మ ప్రథమలో నుండును ఈ వాక్యమున కర్మణి ప్రయోగ మందురు Passive Voice

నాచే పుస్తకము చదువఁబడెను

21 కర్మ జడపదమైనచో దానికి ద్వితీయావిభక్తి గాని ప్రథమావిభక్తి గాని ఉండవచ్చును.

ప్రాణములు లేనివి జడములు. బల్ల కలము, గుడ్డ వెల
నేను పుస్తకము చదివితిని-నేను పుస్తకమును జదివితిని

రాముఁడు పుస్తకము చదివెను ఇందు రెండుపదములు ప్రథమావిభక్తులే ప్రథమావిభక్తి కర్త అన్నమాటను నమ్మి కొన్నచో ఇక్కడ నెట్లు? కనుక అర్థమును చూచుకొని జాగ్రత్తగా కర్త కర్మల గ్రహింపవలయును.

22 పనిని చేయువాఁడు కర్త తక్కినది కర్మము
రాముఁడు పుస్తకము చదివెను
చదువుపనిని చేసినవాఁడెవడు? రాముఁడు, కనుక అది కర్త. మిగిలినది 'పుస్తకము' అనునది కర్మ (ఇప్పటి కింత నేర్చుకో)

23 కర్తకర్మ క్రియలకు విశేషణము లుండును
బుద్ధిమంతుఁడగు రాముడు పెద్దపుస్తకమును బాగుగా చదివెను
రాముఁ డెటువంటివాఁడు? బుద్ధిమంతుఁడు. ఇది కర్తకు విశేషణము.

పుస్తక మెటువంటిది? పెద్దది 'పెద్ద' అనునది కర్మకు విశేషణము.
ఎట్లు చదివెను? బాగుగా ఇది క్రియావిశేషణము

24 తెలుగుపదములగు విశేషణములు విశేష్యమును కఱచుకొనియుండును. ఆ విశేషణములు విభక్తి లేకుండ నుండగలవు.

పెద్ద చిన్న మంచి చెడ్డ వేడి తియ్యని పుల్లని మొదలైనవి.
ఉదా పెద్ద పుస్తకము మొ

25 సంస్కృత పదములు విశేషణము లైనచో వానికి లింగ విభక్తి వచనము లుండును విశేష్యమునకుండు లింగ వచనములే విశేషణమున కుండును విశేష్య మేవిభక్తిలో నున్నను విభక్తి

మాత్రము సాధారణముగా ప్రథమలో నుండును అప్పుడు విశేష్య విశేషణములకు నడుమ 'అగు' 'అయిన' అనునవి ఉండును.

అగు-తద్ధర్మవిశేషణము 'అయిన భూతార్థక విశేషణము

బుద్ధిమంతుఁడగు రామునితో స్నేహము చెయ్యుము

రామునితో-విశేష్యము తృతీయ ఏకవచనము బుద్ధిమంతుఁడు-విశేషణము ప్రథమ ఏకవచనము

విశేష్యము తృతీయలోను విశేషణము ప్రథమలోను కలుగు కాన నడుమ 'అగు అను తద్ధర్మవిశేషణము వచ్చినది

26 సర్వనామములను విశేషణము లుండును

బుద్ధిమంతుఁడగు వానితో స్నేహము చేయుము

వానితో - సర్వనామము తృతీయ ఏకవచనము బుద్ధిమంతుఁడు-విశేషణము ప్రథమ ఏకవచనము

27 'గా - గాఁ' చేరినవి ప్రథమ ఏకవచనము

భాగుగా - అందముగా మొ

28 అసమాపక క్రియలతో వాక్యమును పెద్దది చేయవచ్చును బుద్ధిమంతుఁడగు రాముఁడు వచ్చి నన్ను బిలిచి నవ్వుచు పెద్ద పుస్తకమును తెచ్చి చదువుచు అర్థమును చెప్పఁగోరెను

29. కర్తకుండు లింగ పురుష వచనములే సమాపక క్రియకు నుండును

30 నామవాచకములు ప్రథమ పురుషములు

రాముఁడు నవ్వుచున్నాఁడు రాముఁడు నవ్వుచున్నవి అనుమా?

రాముఁడు
నవ్వుచున్నాఁడు } పుంలింగ - ప్రథమపురుష - ఏకవచనము

3 అసమాపక క్రియలు సమాపకక్రియలతో అన్వయింప వలయును కనుకనే అసమాపకములను క్రియాకాంక్షములు అందురు

వాఁడు వచ్చి నన్ను చూడక చదువుకొనుచుండెను

ఉండెను-క్రియ

ఆకాఁక్షింతము

ఉండెను ఏమి చేయుచు?-చదువుకొనుచు

మఱియు నేమిచేయక? - చూడక. (ఎవరిని?—నన్ను)

ఇంక ఏమిచేసి?—వచ్చి

మఱల వచ్చి ఏమిచేసెను? — చదువు కొనుచుండెను ఇట్లు ప్రశ్నింపవచ్చును ఇదే ఆకాంక్ష

32. ధాతుజ విశేషణములు నామముతో నన్వయింపవలయును. కనుకనే వానిని నామాకాంక్షములు అందురు

చూచిన బాలుఁడు

బాలుఁ డెట్టి వాఁడు? చూచిన వాఁడు

ధాతుజ విశేషణములు నామమునకు పూర్వమందుండవలయును.

ఏ పదమున కేవి చెప్పవలయునో వ్రాసెదను

a. వాక్యమును రెండు మూఁడు సారులు పఠించి అర్థము తెలిసికొనుము

b పిమ్మట సమాపకక్రియను గుర్తించుము. (ఇది సాధారణముగా వాక్యము చివరనే ఉండును.)

c ఆవల కర్తను తర్వాత కర్మన్ను గ్రహింపుము. ఇపుడు కర్త కర్మ క్రియ గల వాక్యమును చెప్పికొనుము

d అంత కర్త కర్మ క్రియలకు విశేషణము లున్నవేమో పరికింపుము.

e. అటుపిమ్మట అసమాపకక్రియ లున్నచో కనిపెట్టి వానికి కర్త కర్మ లున్నవేమో చూడుము.

(సమాపకమును-అసమాపకమును పటుకొని ఆకాంక్షించినచో అన్నిపదములు గిట్టున తిరుగును)

f పదవిభాగము చేయవలయును

ఇప్పుడు శబ్దలక్షణ మిట్లు :—

33 కర్తృపదమైనచో ?

1 కర్త (అని వ్రాయవలయును)
2 ఏ విశేష్యము? లేక ఏ విశేషణము? లేక, ఏ సర్వనామము?
3 ఏలింగము ?
4 ఏ పురుషము?
5 ఏ విభక్తి?
6 ఏ వచనము ?
7 కళయా ? ద్రుతప్రకృతికమా ?
8. ఏ క్రియకు కర్త?

34. కర్మపదము ఐనచో —

1 కర్మ (అని వ్రాయుము)
2 ఎ విశేష్యము? లేక ఎ విశేషణము? లేక ఏ సర్వ నామము ?
3 ఏ లింగము ?
4 ఏ పురుషము ?

5 ఏ విభక్తి ?
6. ఏ వచనము ?
7 కళయా ? ద్రుతప్రకృతికమా ?
8 కర్తృపదమేది ?
9 ఏ క్రియతో నన్వయము ?

35 సమాపక క్రియ ఐనచో —

1. సమాపక క్రియ (అని వ్రాయుము)
2 ఏ ధాతువు ? కర్తృర్థకమా ? కర్మార్థకమా ? ప్రేరణార్థకమా ? 10 వ పారములోని ఏ రకముల ధాతువులలో నే ధాతువు ?
3 సకర్మకమా ? అకర్మకమా ?
4 ఏ కాలము ? భూత భవిష్య ద్వర్తమాన తద్ధర్మ వ్యతిరేక ప్రార్థనాదులలో నేది ? (11 వ పా చూ)
5 ఏ లింగము ?
6 ఏ పురుషము ?
7. ఏ వచనము ?
8. కళయా ? ద్రుతప్రకృతికమా ?
9 కర్తృపద మేది ?
10. కర్మపద మేది ?

36 అసమాపక క్రియ ఏనచో —

1 అసమాపక క్రియ
2 ఏ ధాతువు ? కర్తృర్థకమా ? కర్మార్థకమా ? ప్రేరణార్థకమా ? 10 పా. ఏ రకములలో నేది ?
3 సకర్మకమా ? అకర్మకమా ?

4 ఏ యసమాపకము ? ఇగంతమా ? అకారాంతమా ?
ఆఱురకముల అసమాపకములలో నేది ?

5. కళయా ? ద్రుతప్రకృతికమా ?

6 కర్తృపద మేది ?

7. కర్మమున్న చో నేది ?

8 ఏ సమాపకక్రియతో నన్వయము ?

37. నామ విశేషణము సంస్కృత పదమైనచో —

1 నామ విశేషణము

2. దేనికి విశేషణము ?
(ఏ నామమునకు ? ఏ సర్వనామమునకు ?)

3. ఏ లింగము ?

4. ఏ పురుషము

5 ఏ విభక్తి ?

6 ఏ వచనము ?

7. కళయా ? ద్రుతప్రకృతికమా ?

38 నామవిశేషణము తెలుఁగుపద మైనచో —

1 నామవిశేషణము

2 దేనికి విశేషణము ? ఏనామమునకు ? ఏసర్వనామమునకు

3 ఏ విశేషణము ?
(గుణవాచక విశేషణమా ? ధాతుజ విశేషణమా ?)

39 ధాతుజ విశేషణమైనచో —

1. ధాతుజ విశేషణము

2. ఏ ధాతువునుండి యేర్పడినది ?

3. ఏ కాలమును సూచించు విశేషణము ?
భూత భవిష్యద్వర్తమాన తద్ధర్మ వ్యతిరేకములలోనేది?)
4 దేనికి విశేషణము
(ఏ నామమునకు ? ఏ సర్వనామమునకు?)

40 క్రియా విశేషణమైనచో —

1 క్రియా విశేషణము
2 ఏ సమాపకమునకు ?
3 కళయా ? ద్రుతాంతమా ?

4 సర్వనామమైనచో —

1 సర్వనామము
2 ఏ సర్వనామము ?
(పురుషబోధకమా ? ప్రశ్న వాచకమా ? సంఖ్యా వాచకమా ?)
3 దేనికి బదులుగా వచ్చినది ?
4 ఏ పురుషము ?
5 ఏ లింగము ?
6 ఏ విభక్తి ?
7 ఏ వచనము ?
8 కళయా? ద్రుతాంతమా ?
9 కర్తయా? కర్మయా?
10 క్రియ యేది ?

42. అవ్యయ మైనచో —

1 అవ్యయము
2. కళయా ? ద్రుతప్రకృతికమా ?

ఇప్పటి కిది నేర్చిన చాలును ముందు 1 వ అంకెలక్రింద వ్రాసినవానిని వ్రాసి పిదప మిగిలిన ప్రశ్నలకు జవాబు వ్రాయవలెను

ఒకదానికి ఒరవడి వ్రాసి చూపెదను

'అంతట సుందరి యగు సీత పోవుచున్న నన్నుఁ బిలిచి పెద్ద పుస్తకమును సరసముగా నడిగెను.

a రెండుసారులు చదివితిని అర్థమైనది

b అడిగెను - సమాపక క్రియ (చివర నున్నది)

c ఎవ రడిగెను? సీత, దేనిని? పుస్తకమును, కనుక సీత పుస్తకమును అడిగెను కర్త కర్మ క్రియల పట్టితిని

d ఎటువంటి సీత? సుందరి యగు సీత.

ఎటువంటి నన్ను? పోవుచున్న నన్ను.

ఎటువంటి పుస్తకము? పెద్దపుస్తకము ఏ విధముగా? సరసముగా ఎటువంటి అని ప్రశ్నవేసిన విశేషణములు వచ్చినవి కర్త కర్మ క్రియలకు విశేషణము లున్నవి

e పిలిచి - అసమాపకక్రియ

ఎవరు పిలిచి - సీత, ఎవరిని - నన్ను

సీత నన్ను పిలిచి - కర్త కర్మలు వచ్చినవి.

f వద విభాగము

ఎంత సుందరి అగు సీత పోవుచున్న నన్నుఁ, పిలిచి, పెద్దపుస్తకమునఁ, సరసముగాఁ, అడిగెను.

లక్షీత
పె ద్దమైన నన్ను
పు స్తకము
} వీనిని ర వ సూత్రప్రకారము కలిపి చెప్పితిని.

అంతట - అని 4 వ సూత్రపరికారము ద్రుత ముంచితిని. అది దుతపరికృతికమేగాన

నన్నూ పిలిచి (5వ సూత్రపరికారము చేసితిని)

సరసముగా, అడిగితి (6 వ సూత్రపరికారము చేసితిని ఇల్లటుంగునది)

శబ్దలక్షణ మిఁక వాసెద.

అంతట — అంతటలు అని కాదుగాన ఇది అవ్యయము (16 వ సూ చూడుము)

(మఱియు 2 వ పా 4 వ సూత్రము నీకు వచ్చునుగదా)

అవ్యయములు కేవి చెప్పవలయునో 42 సూ. జూచితిని

1 అవ్యయము 2 దుష్టాంతము

సుందరి—సీత స్త్రీ గాన దాని విశేషణమును స్త్రీ లింగమే (25 సూ)

అంత—(37 సూ చూచితిని)

1 నామవిశేషణము

2 సీత అను నామమునకు విశేషణము

3 స్త్రీ లింగము

4 ప్రథమ పురుషము

5 ప్రథమావిభక్తి

6. ఏకవచనము

7 కళ.

అగు—(39 సూత్రము చూచితిని)

1 ధాతుజవిశేషణము

2. అగు ధాతువునుండి యేర్పడినది.

3 తద్ధర్మార్థక విశేషణము
4. సీత అను నామవాచకమునకు విశేషణము

సీత—(33 సూ. చూచితిని)

1 కర్తృపదము
2. సంజ్ఞావిశేష్యము
3 స్త్రీ లింగము
4 ప్రథమపురుషము (30 సూ ప్రకారము)
5 ప్రథమావిభక్తి
6. ఏకవచనము
7 కళ
8 అడిగెను అను క్రియకు కర్త

పోవుచున్న—(39 సూ. చూచితిని.)

1 ధాతుజవిశేషణము
2. పోవు ధాతువునుండి యేర్పడినది
3 వర్తమానార్థక విశేషణము
4. నన్ను అను సర్వనామమునకు విశేషణము

నన్ను — (41 సూ చూచితిని)

1 సర్వనామము
2. [illegible]పురుషముగాన పురుషబోధక సర్వనామము
3 [illegible]వాడో వానికి బదులుగా వచ్చినది)
4 ఉత్తమ పురుషము
5 [illegible] మధ్యమ పురుషములకు లింగములు లేవు
6. [illegible]విభక్తి
7 [illegible]వచనము

8. ద్రుతాంతము
9. కర్మ
10 పిలిచి అను సమాపక క్రియకు కర్మ

పిలిచి—(36 సూ చూచితి)

1 అసమాపక్రియ
2 పిలుచు ధాతువు - కర్త్రర్థకము
3 సకర్మకము
4 ఆగంతాసమాపకము
5 కళ
6 సీత - కర్త
7 నన్నన్ - అనునది కర్మ
8 అడిగెను అను సమాపకముతో అన్వయము

పెద్ద— (38 సూ చూచితిని)

1 నామవిశేషణము
2 పుస్తకము - అను నామమునకు విశేషణము
3 గుణవాచక విశేషణము

పుస్తకము— (34 సూత్రము చూచితిని)

1 కర్మ
2 విశేష్యము—జాతివాచకము
3 నపుంసకము
4 ప్రథమపురుషము
5 ద్వితీయావిభక్తి
6 ఏకవచనము
7 దుత్రాంతము

8 సీత - కర్త
9 అడిగెను - అను క్రియతో అన్వయము

సరసముగా — (40 సూ చూచితిని)

1 క్రియా విశేషణము
2 అడిగెను అను సమాపకక్రియకు విశేషణము
3 దృష్టాంతము

అడిగెను — (35 సూ చూచితి)

1 సమాపక క్రియ
2 అడుగు ధాతువు - కర్త్రర్థకము
3 సకర్మకము
4 భూతకాలము
5 కర్త స్త్రీలింగముగాన 29 సూ ప్రకారము స్త్రీలింగము
6 ప్రథమ పురుషము
7 ఏకవచనము
8 దృష్టప్రకృతికము
9 సీత — కర్త
10 పుస్తకమును — కర్మ

7 861